18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
ఆదివారం | 22 డిసెంబర్ 2024 | పేజీలు 18

లక్షలాదిమంది ప్రజలకు

# గుండె ధైర్యం వైయస్ జగన్

**- జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసిన హిరాపురం ఫయాజ్ బాష**



**తాడిపత్రి మేయర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని ఫయాజ్ భాషా ట్రస్ట్ కార్యాలయం నందు వైయస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. జగన్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ట్రస్ట్ చైర్మన్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు హీరా పురం ఫయాజ్ భాషా ఆధ్వర్యంలో అభిమానులతో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కటింగ్ జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల గుండెల్లో తనదైన ముద్ర వేసుకున్న వ్యక్తి, వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. లక్షలాదిమంది ప్రజలకు ఆయన ఒక

మిగతా 4లో



బుల్లసముద్రం వద్ద

## ఘోర రోడ్డు ప్రమాదం

**లారీని వెనుకనుండి డీ కొట్టిన ట్రావెలర్ టెంపో**

**నలుగురు మృతి, 10 మంది పరిస్థితి విషమం.**

**డ్రైవర్ నిద్ర మత్తుతో ఈ దారుణ ఘటన**

**క్షత గాత్రులను మడకశిర ప్రభుత్వ ఆసుపత్రి కి తరలింపు**

**మడకశిర, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో ని బుల్ల సముద్రం వద్ద శనివారం తెల్లవారుజాము న జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కోడికొండ నుండి శిరాకు వెళ్లే జాతీయ రహదారిలో శనివారం తెల్లవారు జామున లారీని వెనుక నుండి ట్రావెలర్ టెంపో డీ కొనడంతో ట్రావెలర్ టెంపోలో ఉన్న

02



ఎంజెపి పాఠశాల

## ఆకస్మిక తనిఖీ

**పాఠశాలలో విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత గురించి అడిగి తెలుసుకున్న మంత్రి సబితమ్మ**

**బుక్కపట్నం మేజర్ న్యూస్**

బుక్కపట్నంలోని ఎం జి పి బాలికల పాఠశాలను శనివారం ఆకస్మికంగా తనికీ చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ హాస్టల్ ప్రాంగణం మరియు విద్యార్థుల వసతి గదులను, బాత్ రూమ్ లను మంత్రి పరిశీలించారు. విద్యార్థులను కలసి ఉపాధ్యాయులు భోదిస్తున్న తీరును ,హాస్టల్ లోని భోజన సదుపాయం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. భోజనం సరిగ్గా పెడుతున్నారా, చదువు బాగా చెప్తున్నార అని విద్యార్థులు ను అడిగి తెలుసుకున్న మంత్రి, అనంతరం పాఠశాల సిబ్బంది తో మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని హాస్టల్ ని పరిశుభ్రంగా ఉంచాలని తెలియజేశారు.హాస్టల్ లో దోమల బెడద ఎక్కువ ఉందని విద్యార్థులు తెలియపరచగా ప్రతి రోజు అన్ని హాస్టల్లోను

మిగతా 4లో



సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ప్రజలకు

## మెరుగైన సేవలు అందించండి

**జిల్లా ఎస్పీ పి జగదీష్**

**గుంతకల్లు డీఎస్పీ కార్యాలయం తనిఖీ**

**సబ్ డివిజన్ పోలీసు అధికారులతో ఎస్పీ సమావేశం**

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా ఎస్పీ పి జగదీష్ ఐపిఎస్ సూచించారు. శనివారం ఆయన గుంతకల్లు డీఎస్పీ కార్యాలయంలో వార్షిక తనిఖీ నిర్వహించారు. అనంతరం గుంతకల్లు సబ్ డివిజన్ పరిధి లోని పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. శాంతి భద్రతల పరిరక్షణ, మహిళల భద్రత విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చోరీలకు అడ్డుకట్ట వేస్తూనే ఇదివరకే జరిగిన నేరాలలో రికవరీలు పెంచాలన్నారు. యు.ఐ కేసులు, అనుమానాస్పద మృతుల కేసులకు జాప్యం లేకుండా పరిష్కారం చూపాలన్నారు.

మిగతా 3లో



నూతన బ్రహ్మరథం తయారీకి

## రూ.1,01,116 విరాళం

**రూ.లక్ష విలువ చేసే వెండి కిరీటాన్ని స్వామివారికి బహుకరించిన దాతలు**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో ని పెన్నహొబిలం శ్రీ లక్ష్మీనరసిం హస్వామి దేవాలయ నూతన బ్రహ్మరథం తయారీకి భక్తులు, దాతలు విరివిగా విరాళాలు అందజేయాలని, వచ్చే కొత్త ఏడాది జనవరి మాసంలో బ్రహ్మరథం తయారీ పనులకు అవసరమైన కార్యాచరణ సిద్ధం చేశామని పెన్నహొబిలం దేవాలయ కార్యనిర్వాహణాధికారి సాకె రమేష్ బాబు శనివారం

మిగతా 4లో



త్వరలోనే

## పేరూరు ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తాం..

పరిటాల సునీత

**పేరూరు ప్రాజెక్టు కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం**

**ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా ధృవీకరణ పత్రాలు**

**రూ.1కోటి 21లక్షలతో గేట్ల మరమ్మతు పనులు ప్రారంభించిన సునీత**

**ఆయకట్టుకు నీరు విడుదల చేసే రోజులు చూస్తారు**

**రామగిరి మేజర్ న్యూస్ :** మరికొన్ని రోజుల్లో హంద్రీనీవా నుంచి పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పనులు ప్రారంభమవుతాయని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. పేరూరు ప్రాజెక్టు కమిటీకి శనివారం జరిగిన ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. పేరూరు, మద్దెలచెరువు, గాండ్లపర్తి, తగరకుం ట, పాలచర్లకు చెందిన సాగునీటి సంఘాల

మిగతా 3లో



మేధస్సుతో కొత్త ఆవిష్కరణలకు

## బీజం వేయాలి

**గణిత శాస్త్ర దినోత్సవంలో ప్రభుత్వ విప్ కాలవ**

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** అభ్యాసం ద్వారా మీలో ఉన్న మేధస్సు కు పదును పెట్టి కొత్త ఆవిష్కరణ లకు బీజం వేసేలా ఆలోచించాలని ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్థానిక కేటీఎస్ ప్రభుత్వ విప్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ రఘురామ మూర్తి అధ్యక్షతన శనివారం నిర్వహించిన గణితశాస్త్ర దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి జరిగిన దేశాల్లో అమెరికా అగ్ర దేశం అన్నారు. అలాంటి అగ్ర దేశంలో లక్షలాది మంది భారతీయులు స్థిరపడితే అందులో వందకు 26 మంది ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన తెలుగు వారు ఉన్నారంటే మన మేధోశక్తి అర్థం చేసుకోవచ్చు అన్నారు. గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్‌ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మన నియోజకవర్గానికి చెందిన ఓ విద్యార్థి సైన్స్ లో రాష్ట్ర స్థాయి అవార్డు పొందడం అభినందనీయమన్నారు. విద్యార్థుల మేధస్సు ను వెలికి తీయాలంటే ఇంజనీరింగ్ కాలేజీలు అవసరం అని ఓ విజన్‌తో 1994-99 మధ్య కాలంలో నే కళాశాలల

మిగతా 3లో

## రెవెన్యూ సదస్సులో 9 దరఖాస్తులు



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మండలం లోని చదం గ్రామంలో శనివారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 9ధరఖాస్తులు వచ్చినట్లు తహసిల్దార్ నాగరాజు తెలిపారు. జాయింట్ పట్టదారుపుస్తకాన్ని సబ్-డివిజన్ చేయడం కోసం 7, రాస్తా కోసం-1, పొలాలకు హద్దులు చూపించుట కోసం-1, మొత్తం 9 దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటేశులు, సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సిఎస్ఆర్ఎంఓగా సిహెచ్ రామకృష్ణ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సి.ఎస్.ఆర్ఎంఓగా డాక్టర్ సి హచ్ రామకృష్ణ ను నియమిస్తూ శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. కర్నూలు వైద్య విధాన పరిషత్‌లో విధులు నిర్వహిస్తున్న ఆయనకు పదోన్నతి కల్పించి అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సి ఎస్ ఆర్ ఎం ఓ గా నియమించారు. గత కొద్ది రోజులుగా ఖాళీగా ఉన్న పోస్టుభర్తి అయ్యింది. **నెల్లూరు డిఎంహెచ్ఓగా డాక్టర్ సుజాత :** అనంతపురం నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అడిషనల్ డీఎంహెచ్వో గా పనిచేస్తున్న డాక్టర్ సుజాతను నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీరు త్వరలో బాధ్యతలను స్వీకరించనున్నట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.

## ప్లాస్టిక్ నిషేధం- నివారణకు సహకరించండి

### పంచాయతీ కార్యదర్శి ఎం గోపాల్



**పామిడి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పామిడి పంచాయతీలో జనవరి నుంచి ప్లాస్టిక్ నిషేదించినట్లు పంచాయతీ కార్యదర్శి ఎం గోపాల్ పేర్కొన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్లాస్టిక్ సంచులను వినియోగించి ఇష్టారాజ్యం గా ఆ కవర్లను డ్రైనేజీలలో వేయడం వల్ల తీవ్ర ఇబ్బందులు తలెత్తుతు న్నాయన్నారు. మిగిలిపోయిన ఆహారం, వ్యర్థ పదార్థాలను ప్లాస్టిక్ కవర్లలో పెట్టి పారవేయడం వల్ల వాటిని మూగజీవులు తినడంతో హానికరమైన ప్రభావాలు కలు గుతున్నాయన్నారు. అలాగే పునర్వినియోగం చేయడం, వాటిని కాల్చడం వల్ల విష పూరిత ఆవిరితో పర్యావరణపరంగా సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. దీంతో ఆరోగ్యం మీద ఎంతో ప్రభావాన్ని చూపుతుందన్నారు. పామిడిని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## వ్యవసాయ విద్యుత్ సామగ్రి చోరీ



**పామిడి, మేజర్ న్యూస్ :** పామిడి స్టేషన్ గ్రామ సమీపాన గల వ్యవసాయ పొలాల్లో స్టార్టర్లు, వైర్లను శుక్రవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. బాధిత రైతుల సమా చారం మేరకు... ఎద్దులపల్లి రోడ్డులోని పలు పొలాల్లో పంటల సాగుకు వినియోగించే విద్యుత్ మోటార్లకు సంబంధించిన స్టార్టర్లను, వైర్ను దుండగులు దొంగలిం చారు. ఉదయాన్నే పొలాలకు నీరు పెట్టేందుకు వెళ్లి చూడగా వైర్లు చోరీకి గురైనట్లు బాధిత రైతులు పెద్ద కుళ్లాయి, శ్రీనివాసులు, మల్లి, కొండన్న వాపోయారు. ఒక్కొక్క రైతుకు రూ. 7వేలు నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు. ప్రతి నెలా స్టార్టర్లు, వైర్లు చోరీకి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో ఈ సారి ఫిర్యాదు సైతం చేయలేదని ఆ రైతులు తెలిపారు.

## బుల్లసముద్రం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

▸▸ మొదటి పేజీ తరువాయి



మనోజ్ (32 ),రత్నమ్మ (65), ప్రేమ కుమారి (30),అతర్వ (2)లు అక్కడికక్కడే మృతి చెందగా 10 మందికి తీవ్ర గాయలయ్యాయి. ట్రావెలర్ టెంపోలో 14 మంది ఉండగా 10 మంది పరిస్థితి విషమం గా ఉండడంతో క్షతగాత్రులను పోలీసులు హుటాహుటిన మడకశిర ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. క్షతగాత్రులు గుడిబండ మండలం కెఎన్ పల్లికి చెందిన వాసులుగా పోలీసులు గుర్తించారు. తిరుమల నుండి తిరుగు ప్రయాణం లో కె ఎన్ పల్లికి వస్తుండగా డ్రైవర్ నిద్ర మత్తు కారణంగా ఈ ఘోర ఘటన జరిగిందని పోలీసుల ప్రాథమిక విచారణలో తెలిసింది.

## దుర్గంలో చిచ్చుపెట్టిన జగన్ సమావేశం

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తో ఇటీవలే తాడేపల్లిలో ఉమ్మడి అనంతపురం జిల్లా ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో సమావేశానికి రాయదుర్గం నియోజకవర్గం నుంచి వైసీపీ మండల కన్వీనర్లు,ఎంపీపీలు జడ్పిటిసి లతో సహా ముఖ్యమైన వైసీపీ నాయకులు హాజరు కాలేదు. అంతేకాకుండా ఎన్నిక కాబడిన ప్రజా ప్రతినిధులు కలుపుకొని సమావేశము తీసుకువెళ్లడంలో వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి విఫలమయ్యారని చర్చ నడుస్తోంది. ఎన్నికైన ప్రజాప్రతినిదులు వదిలిపెట్టి నిత్యం తనకు భజన చేసే కొంతమంది నాయకులు ను కనీసం వార్డు మెంబర్ గా కూడా గెలవలేకపోయినప్పటికీ వారిని సమావేశానికి తీసుకెళ్లి జగన్మోహన్ రెడ్డికి పరిచయం చేయించి ఫోటో సోషల్ మీడియాలో పోస్ట్ చేశారని వైసీపీలో గుసగుసలు వినిపిస్తుంది. ఆ ఛాయ చిత్రాలను చూసి ప్రస్తుత ప్రజా ప్రతినిధులుగా ఉన్న వైసీపీలో అగ్గిమీద గుగ్గిలయ్యారు. ఏమిటిది వైసీపీలో ఏం జరుగుతుంది అంటూ రాయదుర్గం నియోజకవర్గం లో చర్చ విపరీతంగా నడుస్తోంది. జగన్మోహన్ రెడ్డికి మేము ప్రజా ప్రతినిధులకు ఉన్న వర్గం అక్కర్లేదంటూ మెట్టుపై విరుచుకుపడుతున్నారు. రాయదుర్గం నియోజకవర్గం లో శనివారం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నియోజవర్గంలో నిర్వహించాలనుకున్న కార్యక్రమానికి ఎవరిని పిలిచినా కూడా మీ భజన పరులే ఉన్నారని తాడేపల్లికి తీసుకుపోయి మాజీ ముఖ్యమంత్రి ని పరిచయం చేయించుకున్న వారే ఉన్నారని వారితోనే కార్యక్రమాలు చేయండి మాతో పని లేదంటూ ఒక మీదే చెప్పేశారు మరో ప్రజా ప్రతినిధులు వర్గం. వైసీపీ సమరమే కర్త ఫోన్ చేసినప్పటికీ క్యాడర్ ఏ మాత్రం నాకు కోచనా పట్టించుకోవడంలేదని చర్చ జరుగుతుంది. ఇప్పటికైనా అధిష్టాన వర్గం ఆచితూచి అడుగు వేస్తే మంచిదని వైసిపి నాయకులు భావిస్తున్నారు. రాబోయే రోజుల్లో వైసిపి పరిస్థితి దిక్కుతోచని అయోమయంలో పార్టీ క్యాడర్ ఉంటుందన్నట్లుగా తీవ్ర విమర్శలు వెళ్ళు వెతుతున్నాయని వైసీపీలో గుసగుసలు వినిపిస్తోంది.

### సకల శాస్త్రాలకు మూలం గణితం..

## ఆర్థిక రంగానికి ఆయువు పట్టు

### పట్టణంలోని ఏవిఆర్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** సకల శాస్త్రాలకు మూలం గణితం అని, అన్ని శాస్త్రాలకు జనని వంటిదని, ఆర్థిక రంగానికి గణితమే ఆయువుపట్టు లాంటిదని ఏవిఆర్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల ప్రిన్సిపాల్ విక్రమ్ బాబు అన్నారు. పట్టణములోని ఏవిఆర్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో శనివారం జగద్విఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు సర్ శ్రీనివాస రామానుజన్ జన్మదిన పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జన్మదినానికి గుర్తుగా ప్రతి ఏడాది డిసెంబర్ 22వ తేదీని జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తిని ఆధునిక భారతీయ విద్యార్థులు, పరిశోధకులు పునికి పుచ్చుకోవాలన్నారు. గణితం లేకుండా ఈనాటి ప్రపంచం ఒక్క అడుగైన ముందుకు వేయలేదని తెలిపారు. దయ నందిన సమస్యలకు పరిష్కారం కనుక్కోవడానికి, శాస్త్ర సాంకేతిక పరిశోధనలు ఉపకారిస్తున్నాయని, అలాంటి పరిశోధనలకు గణితమే పునాదిగా గుర్తు చేశారు. ఎందరో ఇంజనీర్లకు శ్రీనివాస్ రామానుజన్ స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు గణితమునకు సంబంధించిన నమూనాలను తయారుచేసి ప్రదర్శించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ విక్రమ్ బాబు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీసు క్వాటర్స్ ను యస్పీ తనిఖీ



**గుత్తి, మేజర్ న్యూస్ :** పట్టణంలో పత్తికొండ రోడ్డు రహదారి ప్రక్కన గల పోలీసులు క్వాటర్స్ లను శనివారం జిల్లా యస్పీ జగదీష్ తనీఖీ చేశారు. గతంలో రెవెన్యూలోని 496 సర్వే లోని 4ఎకారులో పోలీసులు కేటాయించిన నివాశ బిల్డింగ్ లు శిథిలావస్థకు చేరుకోవడంతో వాటిని తొలగించారు. సంబంధించిన స్థలంలో నూతన బిల్డింగ్ కొరకు మండల సర్వేయర్ సాయి తో పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిఐ వేంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది విఆర్వో సురేంద్రతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక కేంద్ర ఏర్పాటు చేయాలి

### కొత్తపేటలో రెవెన్యూ సదస్సులో పలు సమస్యలు



**గుత్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని కొత్తపేట సచివాలయ పరిధిలోని అగ్నిప్రమాదం కేంద్ర ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవిన్యూ సదస్సులో బాగంగా శనివారం తహశీల్దార్ డి ఓబులేసు అద్వర్యంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో పలు సమస్యలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ రెవెన్యూ లోని 409 సర్వే నెంబర్ లోని 40 సెంట్లు స్థలం అగ్నిమాపక కేంద్ర ఏర్పాటు చేయాలని గతంలో ప్రతిపాదనలు పంపిచారని గ్రామస్థులు తెలిపారు. అంతేకాకుండా గ్రామంలో పాతురులోని సన్మానవాటిక స్థలంలో సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. వీటితో పాటు ఇళ్లు లేని వారు గృహ నివేశన స్థలం కేటాయించాలని గ్రామంలో నెకలకొన్న భూ సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఇ సూర్యనారాయణ, సర్వేయర్ సాయి, విఆర్వో లు సురేంద్ర, కిషోర్, పక్కిరప్ప, బాలరాజు, శాంతి, టిడిపి మాజీ కోప్సన్ సభ్యుడు ఇషాక్, సర్పంచ్ గురు మస్తాన్, చేరువు అద్యక్షులు నాగభూషణం, రామదాసు, లక్ష్మినారాయణ, సూరితో రెవెన్యూ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రంలో వైయస్సార్ సర్కిల్ నందు వైఎస్ఆర్ విగ్రహం వద్ద శనివారం మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక జనరల్ సెక్రటరీ రామాంజినేయులు ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు కలిసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు ముఖ్య అతిథులుగా వైకాపా మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొని కేక్ కట్ చేసినారు. ఈ సందర్భంగా పార్టీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జగన్ ఆశయాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో జగన్ పాలనలో అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులను తీసుకుని వచ్చి అన్ని వర్గాలకు న్యాయం చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా ముఖ్య నాయకులు కో అప్షన్ మెంబెర్ సర్దార్ వలి, మాజీ చేర్మెన్ క్రిష్టప్ప, ఎడమల ఈశ్వరయ్య, ప్రమీలమ్మ, నరసింహులు, ఎస్టీ సెల్ శంకర్ నాయక్, శంకర్ రెడ్డి, ఎస్సీ సెల్ సంగప్ప, శ్రీకాంత్, వేణు, గిరీష్ రెడ్డి, సెల్ పాయింట్ రాజు, శీనా నాయక్, లక్ష్మన్న, గండి సంగప్ప, అంజి, శివ, భజంత్రి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బసవ న పల్లి గ్రామానికి చెందిన ఆదిమూర్తి రెడ్డి తన పొలంలో వ్యవసాయ పనులు చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి ఎద్దు మృతి చెందింది. వివరాల్లోకి వెళితే ఉదయం పొలంలో సాళ్ళు దున్నుతున్న క్రమంలో, తన పొలంలో పక్కన ఉన్న స్టే వైరుకువిద్యుత్ ప్రవహించడంతో ఒక్కసారిగా ఆ ప్రాంతానికి చేరుకునేసరికి విద్యుత్ ఘాతం తగిలి ఎద్దు మృతి చెందింది. వెంటనే రైతు మరియొక ఎద్దును బలవంతంగా లాగి తాను కూడా ప్రాణాల నుంచి బయటపడి రక్షించుకున్నాడు. ఏది ఏమైనా మండల పరిధిలో ఇలాంటి సంఘటనలు జరగకుండా విద్యుత్ శాఖ సిబ్బంది ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఉన్నఫలంగా 50వేల రూపాయల విలువచేసే మృతి చెందడంతో రైతు ఆదిమూర్తి రెడ్డి తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుకు సహాయం చేయాలని గ్రామ ప్రజలు కోరారు.

# త్వరలోనే పేరూరు ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తాం..

▸▸ మొదటి పేజీ తరువాయి

అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కలిసి పేరూరు ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మలను ఎన్నుకున్నారు. ఈపదవులకు ఎలాంటి పోటీ లేకపోవడంతో ఏకగ్రీవమయ్యాయి. పేరూరు ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ గా పేరూరు గ్రామానికి చెందిన కురుబ కోటే లక్ష్మీనారాయణ రెడ్డి, వైస్ ఛైర్మన్ గా భోగినేపల్లి గ్రామానికి చెందిన పెనకలపాటి లక్ష్మన్నలు ఎన్నికయ్యా రు. ఎన్నికల అధికారుల సమక్షంలో ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా ధృవీకరణ పత్రాలు అందజేశారు. పేరూరు ప్రాజెక్టు గేట్ల మరమ్మతుల కోసం కోటి 21లక్షల రూపాయలు ప్రభుత్వం విడుదల చేయగా.. ఈ పనులను ఎమ్మెల్యే సునీత నూతన కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ లను అభినందించారు. గతంలో పేరూరు ప్రాజెక్టుకు నీరు వచ్చినా.. కేవలం అలంకార ప్రాయంగా మార్చారన్నారు. కనీసం గేట్ల మరమ్మతులకు కూడా నిధులు ఇవ్వకపోవడం వలన నీరు వచ్చినా ఉపయోగం లేకుండా చేశారన్నారు. ఈ సారి కచ్చితంగా పేరూరు ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని.. హంద్రీనీవా నీటితో ప్రాజెక్టును నింపుతామన్నారు. అయితే ఇప్పటికే సేకరించిన భూములకు పరిహారం ప్రస్తుత ధరల ప్రకారం ఇవ్వాల్సి ఉందని.. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా సానుకూలత వ్యక్తం చేసినట్టు చెప్పారు. రైతులకు పరిహారం ఇచ్చిన తర్వాతనే పనులు ప్రారంభిస్తామని ఆమె స్పష్టం చేశారు. పేరూరు ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టుకు నీరు ఇచ్చే రోజులు త్వరలోనే వస్తాయని ఎమ్మెల్యే సునీత అన్నారు... ఈ కార్యక్రమానికి టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు మాజీ ఎంపీపీ పరందామా యాదవ్ మండల కన్వీనర్ సుధాకర్ బీసీ సెల్ అధ్యక్షుడు చిత్రంజన్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

### జనం మెచ్చిన నేత జగనన్న

### వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త దీపిక



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం వైసీపీ కార్యాలయంలో జననేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు మధ్య హిందూపురం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త దీపిక వేణు రెడ్డి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. కిమ్స్ సవేరా ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త దీపిక మాట్లాడుతూ జగనన్న నా ఎస్సీ ఎస్సీ బీసీ మైనార్టీ అంటూ పేద ప్రజలను గుండెల్లో పెట్టుకుని ప్రజా సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా ప్రజలందరికీ నేరుగా వారి ఖాతాల్లోకి సంక్షేమ పథకాలను అందించారని సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకు పాలన అందించారన్నారు. ప్రస్తుతం ప్రజా సంక్షేమ పథకాలను గాలికి వదిలేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని సూపర్ సిక్స్ పథకాలు ఏమయ్యాయి. ఆరు నెలలు పూర్తి అవుతున్న సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమయ్యారు అని పేర్కొన్నారు. రాష్ట్రంలో మరల మంచి రోజులు రావాలంటే జగనన్న ను సీఎం చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు వైసిపి నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు, మహిళలు అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు



తాడిపత్రి మేజర్ న్యూస్: గణిత మేధావి శ్రీనివాస్ రామానుజన్ జయంతిని పురస్కరిం చుకొని యాడికి మండలం కోనరోడ్ నందు గల శ్రీ వివేకానంద హైస్కూల్‌లో గణిత దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించు కున్నారు. హెడ్ మిస్ట్రెస్ శైలజ రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గణితశాస్త్రంలో ఎన్నో గణిత సూత్రాలను కనుగొన్నారన్నారు. 1887లో జన్మించిన ఆయన గణితంలో 3900 సమస్యలకు సులభ తరమైన పరిష్కారాలను కనుగొన్నారని తెలిపారు. 32 సంవత్సరాల వయస్సులోనే ఆయన మరణించడం దురదష్టకరమన్నారు. విద్యార్థులు ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు గణిత భావజాలాన్ని పెంపొందించు కోవాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రంగారెడ్డి విధ్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు ..

## వాల్మీకి దేవాలయానికి భూమి పూజ



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండలం పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలో నూతన వాల్మీకి మహర్షి దేవాలయం నిర్మాణానికి భూమి పూజా కార్యక్రమంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మి నారాయణ, స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రావణిశ్రీ మాట్లాడుతూ వాల్మీకి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, గ్రామస్థులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దీక్ష భక్తులకు అన్న ప్రసాద వితరణ



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపూర్‌లోని బెంగళూర్ రోడ్డు నందు నెలకొన్న శ్రీ అయయప్ప స్వామి దేవాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, పుట్టినరోజు సందర్భంగా హిందూపూర్ విద్యానగర్ కు చెందిన వైసిపి మైనారిటీ యువ నాయకులు జూబెర్ అహ్మద్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టిన భక్తులకు అన్నదాన వితరణ చేశారు. జూబెర్ మరియు పలువురు మాట్లాడుతూ శ్రీ అయయప్పస్వామి దీవెనలు ఆశీర్వాదాలు ఎల్లపుడూ జగన్ మోహన్ రెడ్డిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమలో బాల గురు స్వామి, ఠాగూర్ గురు స్వామి, లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్, లేపాక్షి ఆంజిన రెడ్డి, శ్రీరాములు, ముత్వాలి సుభాన్ సుహైల్ అయ్యప్ప స్వామి దీక్ష స్వాములు ఆటో సంజీవ రామంజి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాన్ని సందర్శించిన మధ్యప్రదేశ్ హైకోర్టు జడ్జి



లేపాక్షి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ప్రసిద్ధి గాంచిన శ్రీ దుర్గా పాపనాశేశ్వర వీరభద్ర స్వామి దేవాలయాన్ని మధ్యప్రదేశ్ హైకోర్టు జడ్జి అచ ల్ కుమార్ పాలివాల్ శనివారం ఆలయాన్ని సందర్శించారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో సౌజన్య లక్ష్మి పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. తదనంతరం ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ఒక విశిష్టతను దేవదాయ శాఖ గట్ల ద్వారా తెలుసుకొని దేవదాయ శాఖ గైడ్ల ద్వారా ఆలయం తెలుసుకొని ముగ్ధులయ్యారు. ఈ కార్యక్రమములో ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ అంబికా లక్ష్మీనారాయణను సన్మానించిన వడ్డెర్ల సంఘం నాయకులు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేర్చాలని పార్లమెంట్ సమావేశాల్లో ప్రస్తావించిన అనంతపురము ఎంపీ అంబికా లక్ష్మీనారాయణను శనివారం ఆయన నివాసంలో వడ్డెర సంఘం ఉమ్మడి అనంతపురము జిల్లా అధ్యక్షులు కుంచెపు వడ్డే వెంకటేసులు ఆధ్వర్యంలో పుష్పగుచ్చాలు అందచేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వడ్డే వెంకటేసులు మాట్లాడుతూ వడ్డెర్లు అన్ని విధాలా వెనుకబడ్డారని...ఎస్టీ జాబితాలో చేర్చిస్తే రిజర్వేషన్ ఫలాలు అందుతాయని, తద్వారా వడ్డెర్లు అన్ని రంగాల్లో అభివృద్ధికి అవకాశం ఉందన్నారు. వడ్డెర్ల సమస్యలు, ఎస్టీ జాబితాలో చేర్చాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పార్లమెంట్‌లో మాట్లాడటంపై వడ్డెర్లంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డే మంజు, వడ్డే సుధాకర్ ,వడ్డే రామ్మోహన్ ,మహబూ భాష తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించండి

▸▸ మొదటి పేజీ తరువాయి

రోడ్డు ప్రమాదాలను తగ్గించాలన్నారు. ఎన్ఫోర్స్మెంట్ వర్క్ ను పెంచాలని సూచిం చారు. రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై పక్కాగా చర్యలుండాల న్నారు. మట్కా, పేకాట, తదితర అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గట్టిగా పని చేయాలన్నారు. గంజాయి, తదితర మత్తు పదార్థాలపై నిఘా ఉంచాలన్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన చేయాలన్నారు. గుంతకల్లు పట్టణంలో సిసి కెమేరాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. శివారు కిలనీలలో డ్రోన్లు ఎగురవేసి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఈ సమావేశంలో గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్, సబ్ డివిజన్ సిఐలు మనోహర్, మస్తాన్, ప్రవీణ్ కుమార్, చిన్నగౌస్, మహానంది, రాజు, వెంకటేశ్వర్లు, యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

## మేధస్సుతో కొత్త ఆవిష్కరణలకు బీజం వేయాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

ఏర్పాటును ప్రోత్సాహించిన నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ ను వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అనంతరం సైన్స్ ఫేర్ లో ప్రతిభ ను చాటిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అంతకు ముందు పట్టణంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులచే నిర్వహించిన గణిత శాస్త్ర సైన్స్ ఫెయిర్ ను ఆయన తిలకించారు. కార్యక్రమంలో గణిత శాస్త్ర అధ్యాపకులు గురుమూర్తి, ఇతర లెక్చరర్ లతోపాటు కళాశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ బసవరాజు , టిడిపి మండల కన్వీనర్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## 2025 సంక్రాంతి పురస్కారాలకు 31 లోపు దరఖాస్తు చేసుకోండి..

### సర్వే జనా సుఖినోభవంతు వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ డాక్టర్ ఇ ఎస్ ఎస్ నారాయణ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జనవరి 12న హైదరాబాదులో సంక్రాంతి ప్రతిభ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నట్లు సర్వే జనా సుఖినోభవంతు వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ డాక్టర్ ఇ ఎస్ ఎస్ నారాయణ శనివారం పత్రిక మూలంగా తెలిపారు. కావున తెలుగు ఉభయ రాష్ట్రాల్లో సామాజిక సేవా తత్పరులు, సామాజిక సేవ సాహిత్యం సంగీతం, నృత్యం, కళలు, క్రీడలు ,విద్య, వైద్య, యోగా కరాటి మెమొరీ పవర్ లాంటి వివిధ రంగాల్లో ప్రతిభావంతులై.. సేవలు అందిస్తున్న వారు సేవలకు సంబంధించి ఫోటోలు, పత్రిక క్లిప్పింగ్స్ జిరాక్స్ కాఫీలతో అలాగే నాలుగు ఫాస్ ఫోటోలను దరఖాస్తు ఫామ్ కు జత చేసి ఈనెల 31.12. 2024 తేదీ లోపు సర్వేజనా సుఖినోభవంతు డోర్ నెంబర్ 1- 20 -164 తిరుమలగిరి గోకుల్ నగర్, వెంకటాపురం,, సికింద్రాబాద్ -15 అడ్రస్ కు పంపగలరని. సర్వే జన సుఖినోభవంతు సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ డా.. ఈఎస్ఎస్ నారాయణ దరఖాస్తుదారులను కోరారు. దరఖాస్తుదారులు పంపే, సేవలకు సంబంధించి దరఖాస్తులను పరిశీలించి జనవరి 12న హైదరాబాదులో జరుగు సంక్రాంతి ప్రతిభ పురస్కారాలు అందజేయనున్నట్లు తెలిపారు.

## గుండ్లపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు

### రెవెన్యూ సదస్సులు భూ సమస్యల పరిష్కార వేదికలు : తహశీల్దార్ షర్మిల




బెలుగుప్ప, మేజర్ న్యూస్ : రెవెన్యూ సదస్సులు భూ సమస్యలు పరిష్కార వేదికలని రైతుల సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ షర్మిల తెలిపారు. గుండ్లపల్లి గ్రామంలోతహసిల్దార్ షర్మిల ఆధ్వర్యంలోరెవెన్యూ సదస్సు శనివారం నిర్వహించారు ముందుగా సీఎం చంద్రబాబు నాయుడు సందేశాన్ని అధికారులు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశంను రైతులకు ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో రైతులు భూ సమస్యలను అధికారులకు తెలియజేస్తూ వాటి పరిష్కార దిశగా కార్యక్రమం సక్రమంగా వినియోగించుకోవాలని, గ్రామంలో రైతులు తమ భూములు సంబంధించిన అన్ని పిటిషన్లు ఆర్టిజిఎస్ గ్రీవెన్స్ పోర్టులో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన విండో నందు ఆన్లైన్ లో నమోదు చేస్తారని తెలిపారు, గ్రామ రైతుల నుంచి అధికారులకు భూ సమస్యలపై వచ్చిన 5అర్జీలకు పరిష్కారం చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రమేష్, విలేజ్ సర్వేయర్, పంచాయతీ కార్యదర్శి అశోక్, సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు, టిడిపి నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ పి జగదీశ్

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండల పరిధిలోని కసాపురం గ్రామం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామిని శనివారం అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఐపీఎస్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ జగదీశ్‌ను ఆలయ అధికారులు, వేద పండితులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రం, తీర్థ ప్రసాదాలను ఎస్పీ జగదీశ్‌కు అందజేశారు.

## లక్షలాదిమంది ప్రజల గుండె ధైర్యం వైయస్ జగన్



▸▸ మొదటి పేజీ తరువాయి

గుండె ధైర్యం అన్నారు.ఐదు సంవత్సరాల పరిపాలనలో 95% పథకాలు అమలు చేసిన ఓ విజనరీగా తన అనుకున్నది ప్రజలకు చేసి చూపించిన నేత మన జగన్మోహన్ రెడ్డి అన్నారు. రాబోయే రోజుల్లో ఆయన రాజకీయ జీవితం పయనం మరింత అభివృద్ధి వైపు అడుగులు వేయాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చవ్వ రాజశేఖర్ రెడ్డి, మరియు కార్యకర్తలు, ట్రస్ట్ సభ్యులు జునైద్, మరియు అభిమానులు పాల్గొన్నారు.

## నూతన బ్రహ్మరథం తయారీకి రూ.1,01,116 విరాళం

▸▸ మొదటి పేజీ తరువాయి



తెలిపారు. అనంతపురం వాస్తవ్యులు భక్తులు పి. శ్రీరాములు వారి సతీమణి జి మాధురి, వారి కుమారులు శ్రీరామ శేష సాయి నూతన రథం నిర్మాణానికి రూ. 1,01,116ల విరాళాన్ని అందజేసినట్లు దేవాలయ కార్యనిర్వాహణాధికారి తెలిపారు. దాతలు నూతన రథం తయారీకి నగుదు రూపంలో విరాళాన్ని సమర్పించగా దేవాలయ కార్యనిర్మాణ అధికారి సాకే రమేష్ బాబు సంబంధిత రసీదును వారికి అందజేశారు. ఇప్పటికే దాతలు, భక్తాదులు రథం ఏర్పాటుకు పెద్ద ఎత్తున తమ వంతు విరాళాలు అందించి సహకరించారని, వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు చెప్పారు. స్వామివారికి వెండి కిరీటం బహుకరణ : స్వామి భక్తులు, అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామకాపురస్తులు గుడిసి రాయలు ఓబయ్య వారి కుటుంబ సభ్యులు రూ.లక్ష విలువ చేసే వెండి కిరీటాన్ని స్వామికి బహుకరించినట్లు పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కార్యనిర్వాహణ అధికారి సాకే రమేష్ బాబు తెలిపారు. దాతలకు దేవాలయ అధికారి పర్యవేక్షణలో ఆలయ అర్చకులు స్వామి చెంత వారి పేరు మీద ప్రత్యేక పూజలు జరిపించి, వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## ఘనంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**లేపాక్షి, మేజర్ న్యూస్ :** లేపాక్షి బస్టాండ్ ప్రాంతంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను మండల కన్వీనర్ నారాయణస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంతోషంగా మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ లీలావతి, అగ్రి బోర్డు చైర్మన్ ప్రభాకర్, సర్పంచులు ఆదినారాయణ, మంజునాథ్, వసుంధర ప్రభాకర్, ఎంపీటీసీలు జైకిసాన్, జెకె ప్రభాకర్, నాగరాజు, చలపతి, లేపాక్షి నారాయణ స్వామి, ఎక్స్ఎంపీటీసీ శంకరప్ప, మొహమ్మద్, మాజీ సర్పంచ్



వైయస్ తిప్పన్న, ఆనంద్, శ్రీరామి రెడ్డి, గోపాలప్ప, జయరామిరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు వి బాలు, టీ.డీపల్లి కృష్ణారెడ్డి, ఏ గోపాల్ రెడ్డి, ఈడిగా శ్రీనివాసులు, శంకర్ రెడ్డి, మాధవరెడ్డి, మోహన్, శ్రీనివాస్, నంజి రెడ్డి తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా, మేళ తాళాలు మంగళ వాయిద్యాలబి నడుమ, భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వహణాధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి మూలమూర్తికి విశేష పూజలు జరిపారు. స్వామికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి, వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి పల్లకిపై కొలువు దీర్చారు. సతీ సమేత స్వామి వారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక



పూజలు జరిపి తదుపరి ఉత్సవ మూర్తులను భాజా భజంత్రీల నడుమ ఆలయము చుట్టూ ప్రదక్షణలు నిర్వహించారు. లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రాకారోత్సవం నిర్వహించి తదనంతరం భక్తుల దర్శనార్థం ఉత్సవమూర్తులను ఆలయ ముఖమండపం లో కొలువు దీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్త జనానికి అన్నదాన వితరణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది రామకృష్ణ, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర, సమస్త భక్తులు పాల్గొన్నారు.





## అవినీతి అధికారి మాకొద్దు బాబోయ్!

### కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు మండిపాటు

### సాధారణంగా ముగిసిన కౌన్సిల్ సమావేశం

**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** గతంలో ఎక్కడ పనిచేసిన అవినీతి ఆరోపణలతో బదిలీ అయ్యి ఇక్కడకు వచ్చినటువంటి రెవిన్యూ అధికారి తారకనాథ్ మాకొద్దు బాబోయ్ అతడిని వెంటనే బదిలీ చేయాలి అంటూ కొందరు కౌన్సిలర్లు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. గుంతకల్ పట్టణంలోనే మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ భవాని అధ్యక్షతన శనివారం కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ నయిమ్ అహ్మద్ మాట్లాడుతూ కౌన్సిలర్లు తమ కాలనీలోన సమస్యలను తెలియజేయాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. కొందరు కౌన్సిలర్లు మాట్లాడుతూ కొత్తగా వచ్చినటువంటి రెవిన్యూ అధికారి మాకొద్దని గత నెలలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో తెలపడంతో అతనిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదో తెలపాలని ప్రశ్నించారు. ఎన్నో సమస్యలపై కౌన్సిల్లో ఆమోదం తెలిపిన చర్యలు శూన్యమని మండిపడ్డారు. దీనికి కమిషనర్ మాట్లాడుతూ రెవెన్యూ అధికారి పై మున్సిపల్ డైరెక్టర్ కు తెలిపామని వారి నుంచి ఆదేశాలు ఏమి వస్తే అది చేస్తామని అన్నారు. మరికొందరు కౌన్సిలర్లు తమ కాలనీలోనే ఉన్నటువంటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కొన్ని కాలనీలలో ఫాగింగ్ చేయకపోవడం వల్ల దోమలు ఎక్కువగా వచ్చి ప్రజలు జ్వరాలతో నరకం అనుభవిస్తున్నారని అదేవిధంగా డెంగ్యూ జ్వరం వచ్చి 11 సంవత్సరాల బాలుడు మృతి చెందాడని తెలిపారు. బీటీ పకీరప్ప కాలనీలో డ్రైనేజ్ సమస్య ఉందని హంపయ్య కాలనీలలో నీటి సమస్య తీవ్రంగా ఉందని చేతిపంపులు పనిచేయడం లేదని ఎండాకాలం వస్తే నీరు లేక ప్రజలు అలమటిస్తారని నీటి సమస్య తీర్చాలని కోరారు. మున్సిపాలిటీ పార్కులో పెద్దపెద్ద చెట్లు ఉన్నాయని వాటి వల్ల పాములు వస్తూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అంతేకాకుండా మెయిన్ రోడ్డుకు మధ్యలో డివైడర్లు నాటి మొక్కలు నాటాలని కోరారు. కమిషనర్ నయుం అహ్మద్ వచ్చినప్పటి నుంచి అభివృద్ధి పనులు చేస్తున్నారని సమస్యలు తీరుతున్నాయని కొందరు కౌన్సిలర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంజెపి పాఠశాల ఆకస్మిక తనిఖీ

▸▸ మొదటి పేజీ తరువాయి



పాగింగ్ చేయాలని ఎంపీడీవో శ్రీనివాసులు ఆదేశించారు. అనంతరం బుక్కపట్నంలోని బీసీ బాలికల హాస్టల్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లోని గదిలో అపరిశుభ్రంగా ఉండడంతో వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి.హాస్టల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని విద్యార్థులకు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే ఇవ్వాలి ఎప్పటికప్పుడు వేడి ఆహారం వండి పెట్టాలని వార్డెన్ కు తెలియజేస్తూ. ముఖ్యంగా విద్యార్థులకు జ్వరం తలనొప్పి వంటి లక్షణాలు ఉన్నప్పుడు వెంటనే హాస్పిటల్ కు తీసుకెళ్లి వైద్య సేవలు అందించాలని హాస్టల్లోకి ఎట్టి పరిస్థితులోను బయట ఆహారాన్ని అనుమతించొద్దు అన్నారు స్టాక్ రికార్డులను పరిశీలించి, హాస్టల్లో శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా తెలుగుదేశం అధికార ప్రతినిధి సాముకోటి ఆదినారాయణ, రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, టౌన్ కన్వీనర్ జంగం వెంకట్రాముడు, తెలుగు విత నాయకుల సుధీర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఈ పంట నమోదును రైతులు తప్పనిసరిగా చేసుకోవాలి

### - జెడిఎ ఉమామహేశ్వరమ్మ

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దుద్దేకుంట, కాలువపల్లి గ్రామాలలో ఈ పంట నమోదు జెడిఎ ఉమామహేశ్వరమ్మ పరిశీలించారు. మండలంలో 17వేల ఎకరాల విస్తీర్ణంగాను 6,800 ఎకరాలు ఈ పంట నమోదు చేయడం జరిగిందని ఏవో పృథ్వీ సాగర్ జెడిఎకు తెలిపగా, అనంతరం జెడిఎ మాట్లాడుతూ త్వరగతిన ఈ పంట నమోదును పూర్తి చేయాలని రైతులకు ఈ కేవైసీ కూడా సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. దీనితోపాటు రైతులు వాతావరణ బీమా కింద టమాటో, మామిడి పంటలకు రైతులు పంటను డిసెంబర్ 31తేదీ లోపల ప్రీమియం చెల్లించాలని అలాగే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద పప్పు సెనగ, జొన్న, మొక్కజొన్న, వేరుశనగ, వరి పంటలను డిసెంబర్ 31 లోపుగా ప్రీమియం చెల్లించాలని తెలిపారు. అనంతరం కాలువపల్లి రైతు సేవ కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎఓ పృథ్వి సాగర్, ఏఈఓ భాగ్య, గ్రామస్థాయి అధికారులు తిమ్మన్న, అర్చన, రోజా, నాయకులు రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఎన్నికల ముందు నారా లోకేష్ యువ గళం పాదయాత్ర సమయంలో విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌కు ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏఈసిఈఏ జి 3045) రాష్ట్ర కోఆర్డినేటర్ పి. రవికుమార్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రం అందజేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వెంటనే స్పందిస్తూ విద్యుత్ కార్మికుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మంత్రి కు సిఫార్సు చేసినట్లు ఆయన తెలిపారు. ఇందుకు సహకరించిన తెలుగుదేశం తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్ లు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు విద్యుత్ అంతరాయం



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండల కేంద్రంలోని నార్పల సబ్ స్టేషన్ పరిధిలోను కురుగానిపల్లి సబ్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ రఘు ఓ ప్రకటనలో తెలిపారు. ఆ సబ్ స్టేషన్ల పరిధిలో మరమ్మత్తు పనులు జరుగుతున్నందున విద్యుత్ అంతరాయం ఉంటుందని మండల ప్రజలకు తెలియజేశారు.ప్రజలు విద్యుత్ అధికారులకు సహకరించాలని ఏఈ కోరారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారికి రఘువీరారెడ్డి సంతాపం



మడకశిర మేజర్ న్యూస్:మడకశిర మండలం బుల్లసముద్రం గ్రామం వద్ద ప్రధాన రహదారిపై శనివారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందడం చాలా బాధకరంగా ఉందన్నారు మృతి చెందిన వారికి సంతాపం తెలియజేశారు ఈ ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు సానుభూతి తెలియజేస్తూ వారు త్వరలోనే కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నానంటూ మాజీ మంత్రి నీలకంఠాపురం రఘువీరారెడ్డి తెలియజేశారు.

## లింగ నిర్ధారణ నిషేధిత చట్టం జిల్లాలో అమలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : డీఎంహెచ్ఓ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి ఆధ్వర్యంలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం, డిస్టిక్ లెవెల్ అడ్వైజరీ కమిటీ సమావేశం జరిగినది. ఈ సమావేశంలో కమిటీ పలు తీర్మానాలు చేయడం జరిగినది, ముఖ్యంగా గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం , జిల్లాలో పగడ్బందీగా అమలుపరిచే విధంగా యంత్రాంగం పలు చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా ఈ చట్టంపై ప్రజలకు వివిధ మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు, ఈ సమావేశం లో ప్రోగ్రాం అధికారులు డా సుజాత, డా యుగంధర్, డా అనుపమ, డా రవిశంకర్, సర్వజన ఆస్పత్రి చిన్నపిల్లల నిపుణులు డా రవికుమార్, స్త్రీ విభాగం నిపుణులు డా నిస్సార్ బేగం,,, డా ప్రసన్న భారతి, పేతాలజిస్ట్, డా లక్ష్మి ,డిపిఆర్ఓ గురుమూర్తి, డెమో, త్యాగరాజ్, డిప్యూటీ హెఛ్ ఈ ఓ గంగాధర్, ఐసిడిఎస్, సి డి పి ఓ వెంకట కుమారి, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు , ఆర్డిటి డాక్టర్ దుర్గేష్, రెడ్స్ అనిత, హెడ్స్ రామ్మోహన్, ఆరోగ్య బోధకులు వేణు, వెంకటేష్, శ్రీకాంత్, లీగల్ అడ్వైజర్ , ఆషారాణి, పాల్గొన్నారు,

## రైతులకు ఉపయోగపడేలా ఉపాధి పనులు చేపట్టాలి..

### – అలం వెంకట నరసానాయుడు




నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండలం బొందలవాడ గ్రామంలో జరిగిన ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులకు సోషల్ ఆడిట్ గ్రామ సభలో టిడిపి సీనియర్ నాయకులు మరియు ఉప సర్పంచ్ అలం వెంకట నరసానాయుడు పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు, రైతు కూలీలకు శాశ్వత నిర్మాణాలు చేపట్టే కార్యక్రమాలు ఉపాధి హామీ పథకంలో చేపట్టాలని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వేతనం మూడు వందల రూపాయలకు పెంచడం జరిగిందని తెలిపారు.శాశ్వత నిర్మాణాలైన గోకులం షెడ్డులు , కమ్యూనిటీ రైన్ వాటర్ హార్వెస్టింగ్ మరియు చిన్న సన్నకారు రైతుల పండ్ల తోటల పెంపకాలు, పూల తోటలు పశువుల గ్రాసం కొరకు అత్యదిక ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ పి గ్రామంలో చేపట్టిన పనులు గురించి వివరించడం జరిగింది. గ్రామంలో ఉపాధి హామీ కింద చేపట్టిన కోటి రూపాయలు శాశ్వత నిర్మాణాల గురించి మరియు ఇతర పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎపిఓలు ఓబన్న, ఎర్రమ్మ , గ్రామ కార్యదర్శి శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## హిందూపురంలో ఘనంగా జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

### – ఉచిత గుండె చికిత్స వైద్య శిబిరం ఏర్పాటు

**హిందూపురం మేజర్ న్యూస్:** పట్టణంలోని స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ సిపి అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు మధ్య హిందూపురం వైఎస్ఆర్సిపి సమన్వయ కర్త దీపిక కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు.అనంతరం కిమ్స్ సవేరా ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అదేవిధంగా పేద మహిళకు దాదాపు 1000చీరలను పంపిణీ చేసి అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త దీపిక మాట్లాడుతూ జగనన్న నా ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీ అంటూ పేద ప్రజలను గుండెల్లో పెట్టుకుని ప్రజా సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా ప్రజలందరికీ నేరుగా వారి ఖాతాల్లోకి సంక్షేమ పథకాలను అందించారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకు పాలన అందించారని ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలను నిరుగార్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో మళ్లి మంచి రోజులు రావాలంటే జగనన్న సీఎం చేసుకుందామని కార్యకర్తలకు







నాయకులకు దీపిక తెలిపారు. కార్యక్రమం అనంతరం వేణు రెడ్డి విలేకరుల తో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం రెడ్ బుక్ రాజ్యాంగం అమల్లో ఉందని ప్రజలను అనాధలు చేసి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు స్వస్తి పలికారు. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ హామీలు చేసి ఒకటంటే ఒకటి కూడా అమలు చేసిన పాపాన పోలేదు. అమ్మ ఒడి ఊసే ఎత్తడం లేదు అని తీవ్రంగా విమర్శలు కురిపించారు. వైయస్సార్సీపి కార్యకర్తలకు అక్రమ కేసులు బనాయించి తీవ్ర ఇబ్బందులు మీరు చేస్తున్నారని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో మద్యం పాలసీని కఠినంగా అమలు చేయాలని, బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలను జారీ చేశారు. అయితే ఈ ఆదేశాలకు విరుద్ధంగా హిందూపురంలో ప్రతి వైన్ షాప్ లోను ఎమ్మార్పీ రేటు కన్నా అధిక ధరలకు అమ్ముతున్నారని, అదేవిధంగా ప్రతి పల్లె పల్లెకు,గల్లి గల్లికి బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని దీన్ని ప్రశ్నించే నాధుడే కరువయ్యాడు, అధికారులు చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. తాము నియోజకవర్గాన్ని వదిలి ఎక్కడికి పారిపోమని హిందూపురంలో ఉండి వైఎస్ఆర్సిపి జెండా ఎగరవేస్తామని అదేవిధంగా ఇంటి దొంగల పని పడతామని పార్టీలోనే ఉండి వెన్నుపోటు పొడుస్తున్న నాయకులకు తగిన గుణపాఠం చెప్పి తీరుతామని వేణు రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ధ్యానం చేయాలి

### – అంతర్జాతీయ ధ్యాన దినోత్సవంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురము మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ ధ్యానం చేయాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శనివారం అనంతపురం నగరంలోని ఫస్ట్ రోడ్, శివాలయంలోని ధ్యాన మందిరంలో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ భారత దేశ సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలని, ధ్యానం ప్రతి ఒక్కరికి ఉపయోగపడేలా ఉండాలని, ప్రతి ఒక్కరూ ధ్యానం చేయాలన్నారు. ధ్యాన విశిష్టతను ప్రతి ఒక్కరికి తెలియజేయాలని, చిన్నతనం నుంచే పిల్లలకు కూడా అలవాటు చేయాలని, మనసును, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే ప్రతిరోజు 1 గంటైనా ధ్యానం కోసం కేటాయించాలని తెలియజేశారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మనశ్శాంతి కనిపించడం లేదని, ధ్యానం వలన అనేక ప్రయోజనాలతో పాటు ఆరోగ్యం బాగుంటుందని, సర్వరోగ నివారణగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హార్ట్ ఫుల్ నెస్ సమస్త డాక్టర్ హరి ప్రసాద్ మాట్లాడుతూ ధ్యానం చేయడం వల్ల అంతర్గత అవయవాలు ఆరోగ్యంగా ఉండి, మనిషి ఆరోగ్యం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామిశెట్టి, వివేకానంద యోగా కేంద్రాల గౌరవ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, బ్రహ్మ విశ్వకుమారి సమస్త ప్రతినిధులు శారద,



వివేకానంద యోగా కేంద్రం ఆర్ట్స్ కళాశాల సెంటర్ ఆంజనేయులు, హార్ట్ ఫుల్ నెస్ సంస్థ, పతంజలి యోగ సమితి, సత్యసాయి ధ్యాన మండలి, శ్రీ రామ కృష్ణ సేవా సమితి, ప్రజాపిత బ్రహ్మా కుమారీస్ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఈషా ఫౌండేషన్, ధ్యాన సంస్థ ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మారుతి ప్రసాద్ ప్రాణాయామ మరియు ధ్యానం చేయించారు. దివాకర్, ఆంజనేయులు, పుల్లయ్య, తారక్, శ్రీనివాసులు శెట్టి, చెన్నకేశవులు, రవి, శ్రీధర మూర్తి, ఇషా రవి మొదలగు అనేకమంది కార్యక్రమంలో పాల్గొని యోగ విశిష్టతను, నేటి సమాజ అవసరమని అనేక విషయాలను తెలియజేశారు.

## క్రీడలతోనే శారీరక, మానసిక ఉల్లాసం

**కదిరి, టౌన్ మేజర్: న్యూస్ :** పట్టణ సమీపంలో ఓబులేశ్వర డిఫెన్స్ అకాడమీ నందు కేంద్ర ప్రభుత్వ యువజన, క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర , యువజన జాగృతి సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం సమితి స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో వాలీబాల్, కబడ్డీ క్రీడలను నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన జాగృతి సొసైటీ అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసం వస్తుందని, క్రీడలు మనిషి ఆలోచన విధానం పై కూడా ప్రభావం చూపి పాజిటివ్ థింకింగ్ ను పెంచుతాయని తెలిపారు. తదుపరి పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు జ్ఞాపికలు, సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఓబులేశ్వర డిఫెన్స్ అకాడమీ చైర్మన్




ఓబులేష్ , డైరెక్టర్ ప్రముఖ న్యాయవాది ప్రభాకర్ రెడ్డి, నెహ్రూ యువ కేంద్ర జాతీయ యువ కార్యకర్త వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్యను అందించండి

**-ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ...**

**-పేరూరు బాలుర గురుకుల పాఠశాల తనిఖీ**



**రామగిరి మేజర్ న్యూస్:** విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పేర్కొన్నారు. శనివారం మండలంలోని పేరూరు లో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆమె కాసేపు ముచ్చటించారు. విద్యార్థులను కలిసి ఉపాధ్యాయులు బోధిస్తున్న తీరును, హాస్టల్లోని భోజన సదుపాయం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల సిబ్బందితో మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని, హాస్టల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. అలాగే కొందరు విద్యార్థులు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ చిత్రాన్ని పెయింటింగ్ వేశారు. ఆ పెయింటింగ్ ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ కు అందజేశారు. ఆ పెయింటింగ్ ను చూసి ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ చాలా సంతోషంగా ఉందని విద్యార్థులను మెచ్చుకున్నారు. విద్యార్థులలో ఇలాంటి కలను కూడా ప్రోత్సహించాలని ఆమె ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ రామకృష్ణ ,ఏటీపీ విజయలక్ష్మి, పేరూరు ఎం జె పిఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- ఘనంగా నిర్వహించిన వైఎస్సార్సీపి పట్టణ నాయకులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో వైయస్సార్ సిపి పార్టీ ధర్మవరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 52వ జన్మదిన వేడుకలను నాయకులు, కార్యకర్తలు అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేతిరెడ్డి సోదరుడు వెంకటకృష్ణారెడ్డి హాజరై, తన చేతుల మీదుగా కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డాక్టర్. వైయస్సార్ విగ్రహానికి పూలల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి,గుర్రం శ్రీనివాస్ రెడ్డి, చందమూరి నారాయణరెడ్డి, బాల్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చడం జరిగిందని కొనియాడారు. జగన్ మోహన్ రెడ్డి పరిపాలన పేదల పక్షాన నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ రమేష్, బడన్నపల్లి కేశవరెడ్డి, మానసపల్లి సాయి, చౌడప్ప, బాల్రెడ్డి, కునుతురు గోపాల్ ,సుభాన్, కరీం, వార్డు కౌన్సిలర్లు, నాయకులు,ఇన్చార్జిలు, పెద్ద ఎత్తున కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ

# గణిత దినోత్సవ వేడుకలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని నైరా ఎరిటేడ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ గోపాల్ నాయక్ పాల్గొన్నారు. ఈ వేడుకలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, కరస్పాండెంట్ శ్వేత అరవపల్లి, ప్రిన్సిపాల్ మల్లికార్జున, వెంకటేష్ చురుగ్గా పాల్గొని గణిత శాస్త్రం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం గణితశాస్త్ర పజిల్స్, క్విజ్‌లు, ఇంటరాక్టివ్ గేమ్‌లతో సహా వివిధ ఆకర్షణీయమైన కార్యకలాపాలు నిర్వహించబడ్డాయి. గణితాన్ని నేర్చుకోవడం సరదాగా ఆనందించేలా రూపొందించబడింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈవో గోపాల్ నాయక్ ప్రసంగిస్తూ నిత్యజీవితంలో గణితం కీలకపాత్ర పోషిస్తూ విద్యార్థుల కెరీర్‌ను తీర్చిదిద్దడంలో దాని ప్రాముఖ్యతను తెలియజేశారు. విద్యార్థులు తమ అకడమిక్ సాధనలో మరియు భవిష్యత్తు ప్రయత్నాలలో రాణించేందుకు గణితంలో బలమైన పునాదిగా పెంపొందించుకోవాలని ఆయన విద్యార్థులకు తెలియజేశారు. కరస్పాండెంట్ శ్వేత, ప్రిన్సిపల్ మల్లికార్జున వెంకటేష్ కూడా విద్యార్థుల్లో గణితంపై ప్రేమను పెంపొందించాల్సిన ప్రాముఖ్యతను తెలియజేశారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించడంలో ఉపాధ్యాయుల అంకితభావం, కృషికి వారు అభినందనలు తెలిపారు. గణితశాస్త్రం యొక్క శక్తికి పునరుద్ధరణ కృతజ్ఞత భావంతో ఈవెంట్ ముగిసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఎంపిపి గంగమ్మ వెంకటరత్నం ఆధ్వర్యంలో జననేత జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక వైయస్ ఆర్ సర్కిల్ లో,డా"రాజశేఖరరెడ్డి విగ్రహనికి పూల మాలలు వేసి, వైయస్ జగన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, వైసిపీ శ్రేణుల నడుమ కేక్ కట్ చేసిన ఎంపిపి గంగమ్మ వెంకటరత్నం, మాజి కన్వీనర్ నారాయణరెడ్డి,చాలకురు లక్ష్మినరసప్ప ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సాధ్యం కానిది సుసాధ్యం చేసి నవరత్నాలలో భాగంగా సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి అందించిన సారధి జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వేణుగోపాల్, సింగల్ విండ్ అధ్యక్షులు కొల్లప్ప, యూత్ నరసింహమూర్తి, రామాంజ నేయులు, లక్ష్మీరెడ్డి, ఒబామా, శంకర్ రెడ్డి, బాబు, అబ్దుల్లా, వెంకటేష్ తదితరులు వందలాదిమంది పాల్గొన్నారు.

## జగనన్న జన్మదిన వేడుకలు జరుపుకున్న చేనేతలు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని సంక్షేమ సామ్రాట్, ప్రజల పక్షపాతి, ప్రజా సేవకుడు, జననేత జగనన్న జన్మదిన వేడుకలు భాగంగా కేక్ కటింగ్ చేసి అంగరంగ వైభవంగా జరుపుకున్న మాస్టర్ వీవర్ చేనేత కులస్తులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన చేసిన సేవా కార్యక్రమాలు ప్రజాభివృద్ధి రాష్ట్ర అభివృద్ధి తదితర వాటిపై గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి డిసి అశోక్, వైసిపి టౌన్ ఉపాధ్యక్షుడు గట్ట మంజు, గూడూర్ రమేష్, మాజీ డీలర్ బాబు, సూరి ఉన్నారు.

## నాలుగేళ్ల తరువాత తాగునీటి సౌకర్యం

**-కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని 25వవార్డులోని పార్థసారధినగర్-2 కాలనీ వాసులకు నాలుగేళ్ల తరువాత ఆ కాలనీవాసులకు తాగునీటి సమస్య తీరింది. కాలనీలో వైసీపీ హయాంలో పైపులైన్లు వేశారే కానీ, తాగునీటి కనెక్షన్ ఇవ్వకుండా వదిలేశారు. దీంతో నాలుగేళ్ల నుండి కాలనీవాసులు తాగునీటిని ట్యాంకర్ల ద్వారా కొనుగోలు చేసేవారు. అంతేకాకుండా అక్కడ ఉన్న ఉప్పునీటినే వాడుకునేవారు. ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ప్రత్యేక చొరవ చూపి తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. ఆయన ఆదేశాల మేరకు ఆ వార్డు టీడీపీ ఇన్చార్జ్ భీమనేనిప్రసాద్ నాయుడు , టీడీపీపట్టణ అధ్యక్షుడు పరిశేసుధాకర్ లు శనివారం మున్సిపల్ సిబ్బంది పైపులైను కనెక్షన్ ఇప్పించి కాలనీలోని కొళాయిలకు తాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాధవరెడ్డి, మున్సిపల్ పిట్టర్ సురేశ్ పాల్గొన్నారు.

## ధర్మవరం ట్రాఫిక్‌పై ప్రయాణికులకు అవగాహన

**- ఎస్ ఐ వెంకట రాముడు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం డి.ఎస్. పి, సీఐ ఉత్తర్వులు మేరకు శనివారం ధర్మవరం ట్రాఫిక్ ఎస్ ఐ ఎస్. వెంకట రాముడు ఆధ్వర్యంలో తమ సిబ్బంది తో పట్టణం లో ట్రాఫిక్ నిబంధనలు పై ప్రజలకు అవగాహన కల్పించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, త్రిబుల్ రైడ్ వెళ్ళరాదని,, రోడ్డునిబంధనలు పాటించడానికి ప్రజలు సహకారం అందించాలని కోరారు. పండ్లు, పూలు అమ్మేవారికి కూడా ట్రాఫిక్ నిబంధనలు పై అవగాహనా కల్పించారు. ఈ మేరకు పట్టణం ప్రధాన కూడలి లో ట్రాఫిక్ చర్యలు తీసుకోవడం జరిగింది అని వారు తెలిపారు.స్పీడ్ గా వాహనాలు నడుపరాదని వారు ప్రజలకు అవగాహన కల్పించారు.

## జిల్లా దిశా కమిటీ సభ్యులుగా సర్పంచ్ ఎంపిక



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండల పరిధిలోని మలసముద్రం పంచాయతీ సర్పంచ్ సువర్ణ-అశ్వర్థ రెడ్డి ని సత్య సాయి జిల్లా దిశ కమిటీ సభ్యులుగా ఎంపిక చేశారు. ఈ ఎంపికకు కృషి చేసిన మంత్రి ఎస్ సవిత హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారథికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జరిగిన తొలి దిశ కమిటీ మీటింగ్ లో హిందూపురం పార్లమెంట్ సభ్యులు దిశ కమిటీ ఆధ్యక్షులు బి.కె పార్థసారథితో పాటు దిశ కమిటీ మెంబెర్ సువర్ణ-అశ్వర్థ రెడ్డి, దిశ కమిటీ మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ టిడిపి సభ్యత్వం నమోదు చేయించుకోండి



**రామగిరి మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ టిడిపి సభ్యత్వం నమోదు చేయించుకోండి అని ముత్యాలంపల్లి టిడిపి నాయకులు పేర్కొన్నారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు శనివారం మండలంలోని ముత్యాలంపల్లి గ్రామంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 65 మంది టిడిపి సభ్యత్వం నమోదు చేయించుకున్నట్టు వారు తెలిపారు. ముత్యాలంపల్లిలోని గ్రామ ప్రజలకు టిడిపి సభ్యత్వం వల్ల కలిగే ప్రయోజనాలు గూర్చి వివరించి ,సభ్యత్వ నమోదు ప్రాముఖ్యతను గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమాకాంత్, ఉమాపతి, బలిజ సురేష్, బండి షణ్ముఖ, సాకే చంగరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మహిళా చట్టాలు,

## సైబర్ మోసాలపై అవగాహన



**చెన్నె కొత్తపల్లి,మేజర్ న్యూస్** మండలంలోని మోడల్ స్కూల్ పాఠశాలల విద్యార్థులకు. మహిళా చట్టాలు, చిన్నారుల రక్షణ చట్టాలు మరియు సైబర్ మోసాలు, బాల్య వివాహాలు-అనర్థాలు, రోడ్డు భద్రతల పట్ల ఎస్సై సత్యనారాయణ అవగాహన చేశారు.చదువుపై దృష్టి కేంద్రీకరించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు ఎలాంటి సమస్య అయిన డయల్ -100/112 నెంబర్లకు తెలియజేసి తక్షణ రక్షణ పొందవచ్చని అవగాహన కల్పించారు.

# ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు..



రొళ్ల మేజర్ న్యూస్:రొళ్ల మండలం కాకి పంచాయతీలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా దివంగత నేత వై,యస్, రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం జగనన్న జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ జన్మ దిన వేడుకలలో పాల్గొన్న..కాకి సర్పంచ్, లక్ష్మమ్మ,ఎంపీటీసీ,లక్ష్మి, మండల కన్వీనర్ నరసింహారెడ్డి,బూత్ కన్వీనర్,యమ్,నాగేంద్ర,రొళ్ల కన్వీనర్,కే,టి,నాగేంద్ర, రంగారెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అభిమానులు.

# అయ్యప్ప భక్తులకు అన్న వితరణ



హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని బెంగళూర్ రోడ్డు నందు నెల కొన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు.. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా మున్సిపల్ పరిధి లోని విద్యానగర్ వైఎస్ఆర్సీపీ మైనారిటీ యువ నాయకులు జుబేర్అహ్మద్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టిన భక్తుల కు అన్న దాన వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జుబేర్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీవెనలు ఆశీర్వాదాలు..ఎల్లపుడూ జగన్ మోహన్ రెడ్డి పై ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను అన్నారు.. ఈ కార్యక్రమ లో బాల గురు స్వామి ఠాగూర్, లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్, లేపాక్షి మండల వైస్ ఎంపీపీ ఆంజిన రెడ్డి, శ్రీరాములు,ముత్యాలి ,సుభాన్, సుహైల్, అయ్యప్ప స్వామి దీక్ష స్వాములు ఆటో సంజీవ,రామంజి, హనుమంతు పెద్ద ఎత్తున స్వాములు పాల్గొన్నారు.

# ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు..



గుడిబండ మేజర్ న్యూస్:మాజీ ముఖ్య మంత్రి వైసీపీ అధ్యక్షులు వైయస్ జగన్మో హన్ రెడ్డి జన్మదిన వేడుకలు..జిల్లా ప్రధాన కార్యదర్శి జి,బి శివకుమార్, వైసీపీ నాయ కులు కార్యకర్తల ఆధ్వర్యంలో గుడిబండ లోని వైయస్సార్ సర్కిల్ నందు కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు పంచి పెట్టి జగనన్న జన్మదిన వేడుకలను నిర్వహించారు.

# ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**శింగనమల,మేజర్ న్యూస్** : శింగనమల మండల కేంద్రంలోని వైయస్సార్ సర్కిల్ లో మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ సీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు వైయస్సార్ సీపీ సీనియర్ నాయకులు బొమ్మన శ్రీరామిరెడ్డి ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. వైయస్ జగన్ జన్మదినం సందర్భంగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాల ర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా బొమ్మన శ్రీరామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మరోసారి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యోగేశ్వరి, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఎన్వీ నారాయణ,వెస్ట్ నరసాపురం సర్పంచ్ వెంకట్రాముడు,కోఆప్షన్ సభ్యులు మర్తాడు ఆలీ భాష,శింగనమల చెరువు మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు వెంకటనారాయణ, చాగంటి గురుమూర్తి రెడ్డి, నాగ వర్ధన్ రెడ్డి, శివపురం తిరుపతయ్య, పూజారి వెంకటరమణ,రమణారెడ్డి, మల్లికార్జున్ రెడ్డి,నవీన్ కుమార్ , ముని, ఆటో అబ్దుల్లా, శివయ్య, బెస్త ప్రసాద్ , రాంభూపాల్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి : ఎస్టీయు



బుక్కపట్నం మేజర్ న్యూస్ : ప్రభుత్వం అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు వెంటనే పరిష్కరించాలని సత్య సాయి జిల్లా ఎస్టియు ప్రధాన కార్యదర్శి కోనంకి చంద్ర శేఖర్ డిమాండ్ చేశారు. శనివారం బుక్కపట్నం మండలంలో బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, తేరు బజార్ ప్రైమరీ స్కూల్ తదితర పాఠశాలలో ఎస్ టి యు సభ్యత్వ నమోదును ప్రారంభిస్తూ ఉపాధ్యాయ సమస్యల తీర్చాలని డిమాండ్ చేస్తూ ఏ ఎఫ్ లోన్ బకాయిలు ,ఏపీజీఎల్ ఐ ఫైనల్ సెటిల్మెంట్ బకాయిలు ,మరియు సరెండర్ లీవ్ బకాయిలు మరియు మధ్యంతర భృతివెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్స్ సామకోటి మల్లికార్జున, మోతీలాల్ నాయక్ ,ఎస్టి యు నాయకులు వర్మ, వెంకటరమణ నాయక్ ఉపాధ్యాయులు జయప్రకాష్ ,నాగేంద్ర, నాగరాజు ,మహమ్మద్ ఇషాక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మడకశిర, మేజర్ న్యూస్** : స్థానిక పట్టణంలోని అమరాపురం బస్టాండ్ వద్ద మాజీ సీఎం వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షుడు జగనమో హన్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయ కర్త ఈరలక్కప్ప ఆధ్వర్యంలో నాయకులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుతగా వారు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. అనంతరం ఈ కార్యక్రమం లో భాగంగా నాయకులు కేక్ కట్ చేసి, పెద్ద ఎత్తున జగన్మోహన్ రెడ్డి కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, వారు సంబరాలు చేసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి లో ఉన్న వైస్సార్సీపీ నాయకులు రోగుల కు పండ్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప, రవిశేఖర్ రెడ్డి ,జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు నరసింహామూర్తి, రంగే గౌడ్, మాజీ ఎంపీపీ కవిత సత్యనారాయణ రెడ్డి,కన్వీనర్ రామిరెడ్డి,



మాజీ వైస్ ఎంపీపీ ఎమ్ఎన్ మూర్తి, మున్సిపల్ తనయుడు జయరాజ్, మున్సిపల్ వైస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి, సర్పంచులు అంజన్ మూర్తి, నరసింహామూర్తి, హనుమంత రాయప్ప, సత్యనారాయణ, నాయకులు, సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



నంబుల పూలకుంట, మేజర్ న్యూస్ : మండల కేంద్రం లో శనివారం వైయస్సార్ విగ్రహం వద్ద ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకు న్నారు. ఈ సందర్భంగా ఆవుల బాలకృష్ణ నాయుడు మాట్లాడుతూ ప్రజల హృదయాలలో నిలిచిపోయిన మహా నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమారుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేశారని కొనియాడారు. మండల కన్వీనర్ రంగారెడ్డి, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, గోవింద నాయక్, పుల్లారెడ్డి, బయారెడ్డి, రాఘవయ్య, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# విద్యార్థినులకు నగదు ప్రోత్సాహక బహుమతులు



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణం లోని హిందూ పురం రోడ్డు రివర్స్ కాలనీ లో ఉన్న మున్సిపల్ ఉన్నత పాఠశాల కు చెందిన ముగ్గురు విద్యార్థినులకు రూ.5000 చొప్పున శనివారం పాఠశాలలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయ అధికారి టి. రమేష్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నాగరాజు మాట్లాడుతూ బ్యాంకు మేనేజర్ చలపతి, అసిస్టెంట్ మేనేజర్ నిర్మల సహకారంతో ఎస్సీ ఎస్టీ బాలికలలో గత సంవత్సరంలో 7, 8,9 వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు నవ్య ఏడవ తరగతి, శాంతి ఎనిమిదో తరగతి, దేవ నందిని ఎంపికయ్యారని, వారికి ప్రోత్సా హక బహుమతులుగా నగదును అందజేయడం జరిగింది అని వివరించారు. సామాజిక స్కాలర్షిప్ బాలికల విద్యాభివృద్ధి కొరకు మంజూరు చేస్తామని మేనేజర్ వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నీటి గుంతలో పడి కాడెద్దులు మృతి

బుక్కపట్నం మేజర్ న్యూస్ : మండల పరిధిలో కొత్తకోట గ్రామంలో శనివారం నీటి గుంతలో పడి కాడెద్దులు మృతి చెందిన ఘటన వెలుగులోకి వచ్చింది కొత్తకోట గ్రామానికి చెందిన పకీరప్ప అనే రైతు వ్యవసాయ పొలం వద్దకు ఎద్దుల బండిలో వెళుతుండగా ప్రమాదవశాత్తు ఎద్దుల బండి గుంతలో పడి మృతి చెందాయి. రైతు అప్రమత్తమై బండి నుంచి ఎద్దుల పట్టిలను వేరు చేసేసరికి పట్టీలు గొంతుకు బిగించుకొని అక్కడకక్కడే మృతి చెందాయి ఈ ఘటన రైతు ఇంత విషాదం నింపింది. ఎంతో అల్లారు ముద్దుగా పెంచుకొని వ్యవసాయం చేసుకుంటున్న ఎద్దులు మృతి చెందడంతో రైతు కన్నీరు వినిపించారు. ప్రభుత్వం ఆదుకో వాలని బాధితుడు రైతు ఆవేదన వ్యక్తం చేశారు.



# ఘనంగా మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



అగళి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన అగలీలో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమా నులు ప్రజలు,మహిళలు వందలాదిమంది చేరుకొని అగళి బస్టాండ్ లో ని దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైయస్ రాజ శేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ శ్రేణులు నివాళులు అర్పించారు. అనంతరం టపాకాయలు పేల్చి కేక్ ను కట్ చేసి అందరికీ స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, సత్యసాయి జిల్లా వైయస్సార్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మహేంద్ర, సర్పంచులు హనుమంతరాయప్ప, ముద్ద రాజు, నటరాజ్, రామన్న, శివకుమార్, వెంకటస్వామి, కృష్ణప్ప, రామకృష్ణప్ప, ఎంపీటీసీలు హేమంత రాజు, సతీష్,సురేష్,బసవరాజు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, నాయకులు జయకుమార్, సూర్య నారాయణప్ప, ఎస్సీ సెల్ యువ నాయకుడు ఈరన్న, డ్రైవర్ కృష్ణ, హరీష్ మారన్న, భోజే గౌడ,దినేష్, కాంతరాజు, ఎండియు ఆపరేటర్ రమేష్,దేవన్న, లింగరాజు, అక్లీమ్, గోవిందప్ప, రావు డి నాగేంద్ర, లెక్చరర్ హనుమంతరాయప్ప, గంటా నాగరాజు, వినయ్, పవన్,గిరీష్ గౌడ తదితరులు పాల్గొన్నారు.

# ఆయకట్టు అభివృద్ధికి కృషి చేస్తా

## – వైవిఆర్ నీటి సంఘ అధ్యక్షులు జయప్రకాష్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ధర్మవరం టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆశీస్సులతో యోగివేమన రిజర్వాయర్ నీటి సంఘ పరిధిలోని ఆయకట్టు అభివృద్ధికి కృషి చేస్తానని వైవిఆర్ జలాశయం సాగునీటి సంఘ అధ్యక్షుడిగా ఎన్నికైన గోడి జయ ప్రకాష్ తెలిపారు. శనివారం స్థానిక జల వనరుల శాఖ కార్యాలయంలో టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ ఆధ్వర్యంలో వైవిఆర్ నీటి సంఘ అధ్యక్షులుగా గోడి జయప్రకాష్, ఉపాధ్యక్షులుగా శివయ్య లను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. వైవిఆర్ కుడి ఎడమ కాలువ ఆయకట్టు క్రింద ఆరు సంఘాలు ఉండగా ఆ సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సంఘ సభ్యులు, ఇరిగేషన్ శాఖ అధికారుల సమక్షంలో ఈ ఎంపిక నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు జయ ప్రకాష్ మాట్లాడుతూ పాలకమండలి, ఆయకట్టుదారుల, అధికారులు, కూటమి నాయకుల సమన్వయము సహకారంతో ఆయకట్టు అభివృద్ధికి, రైతాంగ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరాముడు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణకుమార్, యోగివేమన రిజర్వాయర్ కుడి ఎడమ కాలువల నీటి సంఘాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు, సభ్యులు, చంద్ర మోహన్, నారాయణ స్వామి, అశోక్, వినయ్ కుమార్, రాధమ్మ, వీటి గ్రామాలకు చెందిన కూటమి నాయకులు పాల్గొన్నారు.



# మైనార్టీ కార్పొరేషన్‌కు రూ. 152 కోట్ల నిధులు మంజూరు

**– బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ**



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** క్రీస్తు బోధనలు ఆచరణీయమని, ఏసు మానవాళి కోసం రక్తం చిందించారని మంత్రి సవిత పేర్కొన్నారు. శనివారం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలలో మంత్రి పాల్గొన్నారు. కార్యక్రమంలో హిందూపురం ఎంపీ పార్థసారథి,ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, మైనార్టీ కార్పొరేషన్ అధికారి రామ సుబ్బారెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసుక్రీస్తును కీర్తిస్తూ ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మైనార్టీ కార్పొరేషన్ కి 152 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. శత్రువులను ప్రేమించాలని, వారి తప్పులను క్షమించాలని బోధించిన క్రీస్తు శాంతిదూత అని కొనియాడారు. ఆయన బోధనలు కేవలం ఏదో ఒక మతానికి మాత్రమే సంబంధించినవి కావని, యావత్తు మానవాళికి మేలు చేసేవని అన్నారు. క్రీస్తు జననం ప్రపంచానికి వెలుగని, ప్రేమ శాంతితో జీవిస్తూ ఆ ప్రేమమూర్తి మార్గంలో పయనిద్దామని మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఎంపీ మాట్లాడుతూ క్రీస్తు సోదరులు క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకోవాలని తెలిపారు, దాదాపు 2000 సంవత్సరాల కిందట డిసెంబర్ 24 న అర్ధరాత్రి 12 తర్వాత జీసస్ జన్మించాడు అంటే డిసెంబర్ 25న జన్మించడంతో ఆరోజున క్రిస్మస్ జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఈటెల స్వామి దాస్, పాస్టర్లు డేనియల్, సర్వేశ్వరరావు, శ్యామల్ టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

## నవోదయలో మెడికల్ క్యాంపు..



లేపాక్షి, మేజర్ న్యూస్ : స్థానికంగా ఉన్న జవహర్ నవోదయ విద్యాలయం నందు శనివారం ఉదయం అల్యూమిని అసోషియేషన్ ఆఫ్ జవహర్ నవోదయ విద్యాలయం లేపాక్షి వారి ఆధ్వర్యంలో 13వబ్యాచ్ (1999-2006)కు చెందిన పూర్వ విద్యార్థులు మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు డాక్టర్ ప్రదీప్తి, డాక్టర్ హరీష్, డాక్టర్ దేవేంద్రనాయక్, డాక్టర్ అభినయరెడ్డిలు విద్యార్థులకు మెడికల్పై అవగాహన కల్పించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం పూర్వ విద్యార్థులకు ప్రీమియర్ లీగ్(ఎస్పిఎల్) బాస్కెట్బాల్, వాలీబాల్, క్రికెట్ మ్యాచ్లను నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం అనంతరం ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగరాజుతో పాటు ఏఏజేన్ వివల్ కోఆర్డినేటర్లు పద్మజ, నవీన్, శారద, జయశ్రీ. ప్రసాద్, సుజిత, ఫణి, తిమ్మారెడ్డి పాల్గొన్నారు.



## సాఫ్ట్ స్కిల్స్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

కొత్తచెరువు మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ సీడ్ యాప్ సంయుక్తంగా సీసీటీవీ ఇన్స్టాలేషన్ , సాఫ్ట్ స్కిల్స్ కోర్సులు ప్రారంభిస్తున్నట్లు శ్రీ సత్యసాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు బుక్కపట్నం స్కిల్ హబ్ లో ప్రారంభిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ మక్బుల్ హుస్సేన్ జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరి కృష్ణ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఐటిఐ, ఇంటర్ ,డిగ్రీ ,పాస్ లేదా ఫెయిల్ ఆ పైన చదివిన నిరుద్యోగ యువకులకు ఈ కోర్సుల ను నేర్చుకోవడానికి అర్హులు. ఆసక్తి ఉన్న యువతి యువకులు తమ ఆధార్ లింక్ కలిగినా మొబైల్ నెంబర్ కలిగి ఉండాలి. కోర్సు కాల పరిమితి 3 నెలలు ఉంటుందని శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు కూడా కలగజేస్తామన్నారు. ఆసక్తి కలవారు స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ ను 7981541994 సంప్రదించాలని కోరారు.

## తాడిపత్రిలో పర్యటించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ కన్నబాబు



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ ఐఏఎస్ కన్నబాబు శనివారం పర్యటించారు. స్థానిక అధికారులతో కలిసి పట్టణంలోని అంబా భవాని స్ట్రీట్ లో పోలింగ్ బూత్ నెంబర్ 247 లో ఉన్న ఓటర్ల నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించారు. స్వయంగా స్థానిక ఓటర్లను వారి సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల నమోదు ప్రక్రియలో అవకతవకలు జరిగితే చర్యలు తీసుకుంటామని ఆయన అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోఅసిస్టెంట్ కలెక్టర్ వినిత, డిప్యూటీ కలెక్టర్ శిరీష, ఆర్డీఓ కేశవ నాయుడు, తహసీల్దార్ రజాక్ వలి,ఎలక్షన్ డిటి నాగేంద్ర రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జననేత జగన్మోహన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

**– హిందూపురం మున్సిపల్ చైర్మన్ బలరాంరెడ్డి**



హిందూపురం మేజర్ న్యూస్: జననేత జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు అంటూ హిందూపురం మున్సిపల్ చైర్మన్ బలరాం రెడ్డి పేర్కొన్నారు. హిందూపురం మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 52వ జన్మదిన వేడుకలను శనివారం తన స్వగృహంలో అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేకులు కట్ చేసి మిఠాయిలు పంచి జగన్మోహన్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనం గుండెల్లో నిలిచిపోయిన జననేత జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రజలకు అందించిన మహా శక్తి , రాజకీయ పురందరుడు జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు..



హిందూపురం మేజర్ న్యూస్: పట్టణం లోని హౌసింగ్ బోర్డ్ లో మాజీ రాష్ట్ర అగ్రో చైర్మన్ నవీన్ నిశ్చల్ కార్యాలయంలో శనివారం జగన్మోహన్ రెడ్డి 52వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నవీన్ నిశ్చల్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 52వ పుట్టినరోజు సందర్భంగా 25 కేజీల కేక్ ను కట్ చేసి నాయకులు ,కార్యకర్తలు జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నవీన్ నిశ్చల్ మాట్లాడుతూ జన హృదయాలలో నిలిచిన జననేత మంచి మనసున్న మహనీయుడు పేద ప్రజల ఆశజ్యోతి జగనన్న కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నానంటూ కొనియాడారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### యూసీమాస్ వరల్డ్ చాంపియన్ పోటీల్లో

## సత్తా చాటిన కదిరి విద్యార్థులు

కదిరి, మేజర్‌న్యూస్ : ఈ నెల 14న ఢిల్లీ యూనివర్సిటీ నందు యూసీమాస్ వరల్డ్ చాంపియన్ షిప్ పోటీలు నిర్వహించగా, అందులో కదిరి విద్యార్థులు పాల్గొని సత్తా చాటినట్లు ఫ్రాంచేజ్ షేక్ సఫియాభాను తెలిపారు. ఈ పోటీలలో 14 మంది విద్యార్థులు పాల్గొన్నారని, ప్రతి విద్యార్థి కప్‌తో పాటు మెడల్స్‌ను సాధించడం జరిగిందని వారు తెలిపారు. హసన్న, అనీషా, అర్షియా, ఇషిక, నితీష్,సబీర్, ఎసాప్, నిషిత్, దీక్షిత్, అఫిఫా, అనాస్,సుశాంత్, జరా, నౌమాన్ తదితర విద్యార్థులు పతకాలు సాధించినట్లు డైరెక్టర్ షేక్ సఫియా భాను తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను డైరెక్టర్‌తో పాటు తల్లిదండ్రులు అభినందిచారు.




## బుల్లసముద్రం రోడ్డు ప్రమాదం బాధాకరం

**– క్షతగాత్రులను పరామర్శించిన ఎస్పీ రత్న**



మడకశిర, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బుళ్ళసముద్రం సమీపంలో శనివారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాధం లో నలుగురు మృతి చెందడం బాధాకరం అని జిల్లా ఎస్పీ రత్న తెలిపారు. శనివారం ఈ విషయం తెలుకున్న ఆమె వెంటనే సంఘటన స్థలాన్ని సందర్శించారు. అనంతరం రోడ్డు ప్రమాదానికి గల కారణాలను పోలీసు అధికారుల ను ఆమె అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతి చెందిన కుటుంబాలను ఆమె పరామర్శించి, ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ఆమె పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమం లో పెనుకొండ డిఎస్పీ వెంకటేశ్వర్లు, రూరల్ సీఐ రాజ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్ నినాదంతో మారుమ్రోగిన మాలగుండ్ల నివాసం

**-వేలాదిమంది జన సందోహంతో**
**జననేత జగనన్న 52వ జన్మదినోత్సవం**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ కేంద్రం లో మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ స్వగృహము నందు జననేత జగనన్న 52వ జన్మదినోత్సవ ఘనంగా నిర్వహించారు. జగనన్న అనగానే నియోజకవర్గం నలుమూలల నుండి విచ్చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక ప్రజాప్రతినిధులు ఎంపీపీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్, సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు కార్యకర్తలు జగనన్న వీరాభిమానులు మధ్య మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ ఆధ్వర్యంలో జననేత జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం కేక్ కటింగ్‌తో పాటు అక్కడికి విచ్చేసిన అందరికీ భోజనం ఏర్పాట్లు తో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాలగుడ్ల శంకరనారాయణ మాట్లాడుతూ జననేత జగనన్న కు ఆ దేవదేవుడు ఆశీస్సులతోపాటు దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో వంద సంవత్సరాలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా జీవిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి ప్రాతినిధ్యం వహించేలా దీవెనలు ఉండాలని కోరుకున్నారు. రామ్మోహన్ రెడ్డి, రొద్దం నారాయణరెడ్డి, సోమందేపల్లి గంగమ్మ, వెంకటరత్నం, నారాయణరెడ్డి, వేణుగోపాల్, నరసింహమూర్తి, రామాంజనేయులు, లక్ష్మారెడ్డి, ఒబామా, రొద్దం, సోమందేపల్లి, పెనుకొండ మండలాల నుండి వైసిపి ముఖ్య నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కంది రైతులు పూర్తిగా నష్టపోయారు వారిని ఆదుకోండి

**-రైతు సంఘం జిల్లా నాయకులు సమతం**
**కాటమయ్య, సిపిఐ మండల అధ్యక్షుడు బండల వెంకటేష్**



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో పొలాల్లో కంది పంటను పరిశీలించిన వ్యవసాయ కార్మిక సంఘం సిపిఐ కార్యకర్తలు బత్తలపల్లి మండలంలో కందికొండ పూర్తిగా నష్టపోయింది మరి అధికారులు నాలుగు నుంచి ఐదు కింటాల వరకు పంట వస్తుందని నివేదిక ఇచ్చారు అది తప్పుడు సమాచారం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కంఠం కాటమయ్య మాట్లాడుతూ రైతులకు పంట నష్టపరిహారం వెంటనే ఎకరాకు 20000 రూపాయలు ఇవ్వాలని మరి పిఏవిఆర్ కుడికాలు కింద చెరువుల నుండి మీరు అందించాలని కంది పంట పూర్తిగా మబ్బులు మాడాలకు మరి నులిపురుగు పట్టి పంట పూర్తిగా నష్టపోయింది ఆ పంట అంతా కూడా రైతులకు ఇన్పుట్ సబ్సిడీ రూపంలో అందజేయాలని మరి ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యకర్తలు లింగారెడ్డి పల్లె ఆదెప్ప మరి జయమ్మ రాగంపల్లి కేశవరెడ్డి నరసింహులు పార్టీ సభ్యులందరూ కూడా తదితరులు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్ కుళ్లాయప్ప ,సిపిఐ మండల కార్యదర్శి కామ్రేడ్ మండల్ వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు అధ్యక్షులు సన్న పెద్దన్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి రామకృష్ణ రైతు సంఘం రైతు సంఘం కార్యకర్త రామదాసు రైతు సంఘం మండల అధ్యక్షులు బి.సత్తెప్ప తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సొంత

# గృహాలను నిర్మించడమే ఎన్‌డిఏ లక్ష్యం..

**-జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** లబ్ధిదారులకు సొంత ఇల్లును నిర్మించడమే ఎన్‌డిఏ ప్రభుత్వము యొక్క ముఖ్య లక్ష్యము అని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మంజూరైనటువంటి గృహాలను నిర్మించుకోలేని లబ్ధిదారులకు నేడు ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో నిర్మించుతామని, ఎస్టీలకు రూ.75000లు ఎస్టీలకు చేనేతలకు అదనంగా రూ.50,000లు చెల్లిస్తున్నామని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు వారు తెలియజేశారు. అంతేకాకుండా గత ప్రభుత్వంలో జనసేన తెలుగుదేశం పార్టీల కార్యకర్తలను ఎన్నో హింసలకు గురిచేసి, ప్రభుత్వ పథకాలు అన్నింటికీ దూరం చేయడం జరిగిందని తెలిపారు. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఎక్కడ కూడా కక్ష సాధింపు చర్యలకు పాల్పడలేదని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. లబ్ధిదారులందరికీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి చేయాలనే వారి ధ్యేయము అని వారు స్పష్టం చేశారు. కాబట్టి ఇకనైనా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు.

**జనసేన పార్టీలోకి చేరిక :** నియోజకవర్గంలోని బత్తలపల్లి మండలం తంబాపురం గ్రామానికి చెందిన 15 కుటుంబాలు బత్తలపల్లి మండల అధ్యక్షులు పురం శెట్టి రవి రమణారెడ్డి సంజీవరెడ్డిల ఆధ్వర్యంలో పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా చిలక మధుసూదన్ రెడ్డి వారందరికీ పార్టీ కండువా కప్పి ఘనంగా ఆహ్వానించారు. అనంతరం చిలక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరికీ కూడా ధన్యవాదాలు తెలుపుతూ, పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు ఎల్లప్పుడూ కృషి చేయాలని తెలిపారు, తాను అన్నివేళలా అందుబాటులో ఉంటూ ఏ ఆపద వచ్చినా ముందు ఉంటానని వారు స్పష్టం చేశారు.

## ప్రయాణికులకు బెంచీల ఏర్పాటు

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** ప్రయాణికుల పట్ల తన ధాతృత్వం చూపించారు బిసి సంక్షేమ శాఖా మంత్రి సవితమ్మ,తన తండ్రి రామచంద్రారెడ్డి గ్నాపకార్థం బెంచీలు ఏర్పాటు చేయించారు. శనివారం మండల కేంద్రంలో మండల కన్వీనర్ సిద్దలింగప్ప, పట్టణ అధ్యక్షుడు వడ్డే సూరీ లు మంత్రి సవితమ్మ పంపించిన బెంచీలను పలు బస్టాండుల్లో ఏర్పాటు చేయించారు. పెద్దమ్మగుడి, వాల్మీకి సర్కిల్, వైయస్ ఆర్ సర్కిల్, కొత్తపల్లి క్రాస్ లలో 12 బెంచీలు, చాకార్లపల్లి, బ్రాహ్మణపల్లి, గుడ్డంనాగేపల్లి, చాలకురు, నడింపల్లి ల వద్ద 8 బెంచీలు వెసారు, ప్రయాణికులు నిత్యం తమ పనుల పై ప్రయాణాలు చేస్తుంటారని,వారు చాలా సేపు నిలబడి ఇబ్బందులు పడుతుండడం చూడలేక, తన తండ్రి పేరున ఈ బెంచీల ఏర్పాటు చేసారన్నారు తేదేపా నాయకులు, మండల వ్యాప్తంగ 20 బెంచీలు వేశామని, త్వరలో ప్రతి బస్టాండులో ఈ బెంచీలు ఏర్పాటు చేయిస్తామన్నారు. ఈ సందర్భంగా నడింపల్లి రామాంజి, జనసేన నాగరాజు, మద్దిలేటి, అంజి, నరేంద్ర తదితరులు పాల్గోన్నారు.



## రేపు మంత్రి సత్యకుమార్యాదవ్ ధర్మవరం రాక



**ధర్మవరం మేజర్ న్యూస్:** రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రిసత్యకుమార్యాదవ్ ఈనెల 23న సోమవారం ధర్మవరంకు రానున్నట్టు బీజేపీ నాయకులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం ఉదయం 10గం టలకు నూతనంగా ఏర్పాటుచేసిన ప్రాంతీయ రవాణా కార్యాలయాన్ని ప్రారంబిస్తారు. 11-30గంటలకు తుమ్మల గ్రామంలో డంపింగ్ యార్డ్లో వర్మీకంపోస్టు యూనిట్ ప్రారంబోత్సవంలో పాల్గొంటారు. ఆ తరువాత మద్యాహ్నం 12-90గంటల నుంచి జీగంటల వరకు జరిగే మున్సిపల్ కౌన్సిల్ కుడ్జెట్ సమావేశంలో పాల్గొంటారని బీజేపీ నాయకులు తెలిపారు.

## మార్కెట్ చట్టాన్ని ఉపసంహరించాలి

**-23 నజిల్లా కేంద్రంలో నిరసనలు**
**-రైతుసంఘాల సమన్వయ సమితి పిలుపు**




**ధర్మవరం మేజర్ న్యూస్:** కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన నూతన మార్కెట్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని ఏపీ రైతుసంఘాల సమన్వయ సమితినాయకులు జంగాలపల్లి పెద్దన్న ప్రభుత్వాన్ని డిమాండ్చే శారు. శనివారం సీపీఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...నూతన మార్కెట్ చట్టం జిరాక్స్ కాపీలను దగ్ధంచేయాలని రైతులకు పిలుపు నిచ్చారు.ఈ మేరకు రాష్ట్రంలోని అన్నిజిల్లా కేంద్రాల్లో నిరసన చేపట్టాలని ఏపీ రైతుసంఘాల సమన్వయ సమితి పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలో ఈనెల 23న నిరసన చేపట్టాలని రైతులకు విజ్ఞప్తిచేశామన్నారు. అదేవిధంగా రైతులపై జరుగుతున్న దమనకాండను ఆపాలని కోరారు శంభూబోర్డర్లో రైతు ఉద్యమ నాయకులపై కేంద్ర ప్రభుత్వం సైశాచిక దాడిని ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎంపట్టణ కార్యదర్శి మారుతి, సీనియర్ నాయకుడు ఎస్ హెచ్ బాషా, నాయకులు కదిరెప్ప తదితరులుపాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని సంకల్పదీక్ష




**ధర్మవరం మేజర్ న్యూస్:** స్వర్గీయ నందమూరి తారకరామారావు కు భారతరత్న ఇవ్వాలని పట్టణంలోని పట్టుచీరల పాలిష్ కార్మికుడు బీఎల్ నరసిం హులు శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట మండల సంకల్పదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా చేనేత కార్మికుడు మాట్లాడుతూ.. స్వర్గీయ ఎన్టీఆర్కు భారత రత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ 41 రోజుల పాటు మండల సంకల్పదీక్ష చేపడుతున్నానన్నారు. బారత రత్న విషయంపై పార్లమెంట్ సమావేశాల్లో కూడా ఎంపీలు పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదేవిధంగా ప్రజలలో చైతన్యం రావాలన్నారు. ఎన్టీఆర్ విశ్వవిఖ్యాత నటసార్వభౌముడని ఎందుకు భారత రత్నను కేంద్రం ఎందుకు ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు.ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా చొరవచూపాలన్నారు.

## అన్నదానం నిర్వహించిన అయ్యప్ప భక్తులు



**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలోని శివాల యంలో శనివారం అయ్యప్ప భక్తులు పుట్ట పర్తి చౌడప్ప , కుటుంబ సభ్యులు అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా అయ్యప్ప భక్తులు అయ్యప్ప నామస్మరణతో భజనలను నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో శివాలయం మారుమ్రోగింది. భజనల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పుట్టపర్తి చౌడప్ప మాట్లాడుతూ స్వామి వారి కృపతో 18 సార్లు అయ్యప్ప మాల ధరించడం జరిగిందని ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం తన పూర్వజన్మ సుకృతం అని ఆయన పేర్కొన్నారు.

## బెలుగుప్ప మండలంలో ఘనంగా వైయస్ జగన్ పుట్టినరోజు వేడుకలు

### కేక్ కట్ చేసిన మండల వైసిపి నాయకులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివైఎస్ జగన్మోహన్ రెడ్డి 52వ పుట్టినరోజు వేడుకలను మండల వ్యాప్తంగా వైస్సార్సీపీ శ్రేణులు శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కన్వీనర్ మచ్చన్న అధ్యక్షతన వైయస్సార్ సర్కిల్ నందు వైయస్సార్ విగ్రహం దగ్గర మండల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా వైస్సార్ సర్కిల్ లో దివంగత మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైస్సార్సీపీ నాయకులు, అభిమానుల మధ్య వైయస్సార్ సిపి నాయకులు కేక్ కట్ చేశారు.నాయకులు ఒకరికొకరు కేక ను తినిపించుకున్నారు అనంతరం నాయకులు మాట్లాడుతూ జగన్ అంటేనే అలుపెరుగని పోరాటమని, కరోనా కష్టకాలంలో కూడా సంక్షేమ పథకాలు అందించిన వ్యక్తి అని, పడి లేచే కెరటం అని, అలాంటి ప్రజా నాయకుడు, మనసున్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు రాష్ట్ర



వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో అధ్యక్షులు శివలింగప్ప, శ్రీనివాసులు, సర్పంచ్లు రామిరెడ్డి, రుద్రానంద, నాయకులు వెంకటేశులు, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పాతన్న, పూల ప్రసాద్, చెక్కేతిప్పేస్వామి, తిమ్మారెడ్డి, బాబురెడ్డి, గోపాల్, ఎర్రి స్వామి, తిప్పు నాయక్, నరేంద్ర, నరసింహారెడ్డి, గాజుల రాము, నరిగన్న, అనిల్, శిర్పి బాబు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం వైయస్ జగన్ జన్మదిన వేడుకలు

### ముఖ్య అతిథిగా హాజరైన యువ నేత వై ప్రణయ్ రెడ్డి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి 52 వ జన్మదిన వేడుకలను పట్టణములోని స్థానక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి తనయుడు యువనేత వై ప్రణయ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వైయస్ జగన్ జన్మదినాన్ని పురస్కరించుకొని , పార్టీ శ్రేణులు యువనేత ప్రణయ్ రెడ్డి చేతుల మీదుగా కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉండాలని ఆకాంక్షించారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ తన పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో తన స్థానాన్ని పదిలం చేసుకున్నట్లు కొనియాడారు. అనంతరం వైకాపాశ్రేణులు తో కలిసి యువనేత వై ప్రణయ్ రెడ్డి గడియార స్తంభం వద్ద ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉరవకొండ



ఎంపీపీ వెలిగొండ నరసింహులు, విడపనకల్లు ఎంపీపీ కరణం పుష్పావతి, వైకాపాశ్రేణులతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, వారి సహాయకులకు బ్రెడ్డు, పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ఈరన్న, బోయ సుశీలమ్మ, బసవరాజు, ఆసిఫ్, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్ర స్వామి, ఎంపీటీసీ ఈడిగ ప్రసాద్, కొడికి గోవిందు, జోగి వెంకటేశులు, ఉస్మాన్, దెయ్యాల నాగరాజు, ఆమిద్యాల సర్పంచ్ శ్రీరాములు, పెన్నహోబిలం దేవాలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ ఎం అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంఎస్ ఉద్యోగుల నిరహార దీక్ష

### శిబిరాన్ని సందర్శించిన కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త దౌల్తాపురం ప్రభాకర్




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని గుంతకల్లు పోస్టల్ డిపార్ట్మెంట్ ఐసిహెచ్ ఆఫీసును గుంతకల్లు నుండి అనంతపురం నకు తరలించకూడదని ఉద్యోగులు 13వ రోజు నిరహార దీక్ష చేస్తున్న శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త దౌల్తాపురం ప్రభాకర్ ఆయన బృందంతో సందర్శించి సంఘీభావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ గుంతకల్లు ఆర్ఎంఎస్ ఉద్యోగులు గతంలో సుమారుగా 1000 మంది వుండేవారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో సంఖ్య తగ్గిపోయింది. ఇప్పుడు వున్న ఉద్యోగుల పై పని భారం పడుతుంది. అయిన క్రమ శిక్షణతో ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. అయినా కూడా నరేంద్రమోడి ప్రభుత్వం వున్న ప్రభుత్వ ఆఫీసులను ప్రైవేట్ పరం చేస్తూ ఉద్యోగులకు భద్రత లేకుండా చేస్తున్నాడు అలాగే ఇక్కడ ఐసిహెచ్ ఆఫీసుకు సంబంధించి సుమారుగా 12 ఎకరముల భూమి మరియు ఉద్యోగులు నివాసముండడానికి 50 క్వార్టర్స్ కూడా వున్నాయి.

ఈ ఆఫీసు బ్రిటిష్ కాలం నుండి ఉన్నటువంటిది ఇక్కడ నుండి దేశంలో ఎక్కడికైనా వెళ్ళడానికి అనుకూలమైన రైలు మార్గం మరియు నేషనల్ హైవే కలిగిన గుంతకల్లు పట్టణం ఈ ప్రాంతం నుండి అనంతపురంకు తరలిస్తే ఆఫీసు స్థలాల కోసం బిల్డింగ్ లకోసం కోట్లాది రూపాయలు ప్రజాధనం ఖర్చుపెట్టే అవసరం వస్తుంది. గుంతకల్లు పట్టణంలోనే వుండాలని ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నా అని ఉద్యోగులకు మా సంపూర్ణ మద్దతు వుంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ అధ్యక్షులు తగరం రామాంజినేయులు, పిసిసి డిలిగెట్ పి లక్ష్మీ నారాయణ యాదవ్, మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రామచంద్ర, మండల నాయకులు బి పుల్లన్న, నాయకులు దాసరి రవికుమార్, బూర్ల నాగరాజు, వెంకట్, మహిళా నాయకురాళ్లు ఎం దీప్తి, తులసి, కమల తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

### డ్రైవర్ పై కేసు నమోదు



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** పెన్నా నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను శనివారం సీజ్ చేసినట్లు రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు. తాడిపత్రి మండల పరిధిలోని బోడయపల్లి గ్రామ పరిసర ప్రాంతాల్లో పెన్నా నది నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండగా ట్రాక్టర్ ను స్వాధీనం తీసుకొని డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఇలాంటి అనుమతులు లేకుండా పెన్నా నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ శివగంగాధర్ రెడ్డి హెచ్చరించారు.

## కార్మిక పరిషత్ ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిష్కరిస్తుండడం శుభపరిణామం అని కార్మిక పరిషత్ జిల్లా కమిటీ సభ్యులు రీజినల్ కార్యదర్శి దేవాంజనేయులు అన్నారు. శనివారం స్థానిక ఆర్టీసీ డిపో ప్రోగ్రాం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆర్టీసీ విలీనం చేయడం వల్ల ఉద్యోగులకు లబ్ధి చేపడుతుందని భావించామని అయితే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉద్యోగులను నట్టేట ముంచారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్టీసీ ఉద్యోగుల్లో సంతోషం నెలకొనింది అన్నారు. కార్యక్రమంలో పాలాభిషేకం కార్యక్రమంలో కార్మిక పరిషత్ జిల్లా కమిటీ సభ్యులు రీజినల్ కార్యదర్శి దేవాంజనేయులు రీజినల్ అధ్యక్షులు వాసుదేవరెడ్డి, రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సోమర రాధాకృష్ణ రీజినల్ వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, డిపో కార్యదర్శి ప్రకాష్, మదార్, నారాయణస్వామి, మల్లికార్జున, రాము పాల్గొన్నారు.



## రెవెన్యూ సదస్సులో అర్జీల వెల్లువ

**పామిడి, మేజర్ న్యూస్ :** మండలంలోని ఎద్దులపల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో అర్జీలు వెల్లువెత్తాయి. ఈ రెవెన్యూ సదస్సుకు గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాస్ హాజరై మాట్లా డారు. రెవెన్యూ సదస్సుల వల్ల రైతులకు భూమి సమస్యలు పరిష్కారమవుతాయ న్నారు. భూ సమస్యలుపై ప్రజలు తగిన ఆధారాలతో వినతిపత్రం అందజేస్తే తప్పు కుండా పరిష్కారం చూపుతామన్నారు. గ్రామంలో మొత్తం 75 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ శ్రీధరమూర్తి పేర్కొన్నారు. రీ సర్వేలో విస్తీర్ణం వ్యాత్యాసంపై ఎక్కువ మోతాదులో వినతులు అందినట్లు ఆయన తెలిపారు. ఈ సదస్సులకు ఎంపీడీఓ తేజోత్స్న, రీసర్వే డీటీ విజయ్, ఆలయ కార్యనిర్వహణాధికారి క్రిష్ణయ్య, హౌసింగ్ ఏఈ మారుతి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు కుటుంబానికి అండగా ఉంటాం

### వైసీపీ నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలో వైసిపి కార్యాలయం నందు, వైసిపి నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి, మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలకృష్ణ హిందూపురం అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా వైసిపి కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తూ అక్రమ కేసులు నమోదు చేయిస్తున్నారని ధ్వజమెత్తారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమయ్యారని విద్యార్థులకు అమ్మఒడి ఊసే లేదని ఫీజు రియంబర్స్ మాటే లేదు రాష్ట్రవ్యాప్తంగా ఒకే ఒక్క మద్యం పాలసీ బెల్ట్ షాపులు మాత్రం కచ్చితంగా అమలుపరిచారని హేద్దేవా చేశారు. ప్రజలు అవకాశం ఇచ్చారు మంచి పరిపాలన చేయండి ఎమ్మెల్యే బాలకృష్ణ సినిమాల లో లాగా రాజకీయాలలో హీరోఇజం చూపించడం సరికాదు అని అన్నారు. తాము బెంగళూరుకి వెళ్ళిపోతామని కొంతమంది ఆరోపణలు పనిగట్టుకొని చేస్తున్నారని హిందూపురం వదిలి ఎక్కడా వెళ్లేది లేదు తాడోపెడో తేల్చుకుంటాం వైసీపీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు ప్రతి కుటుంబానికి అండగా ఉంటాం భయపడే ప్రసక్తే లేదంటూ పేర్కొన్నారు.

## తెదేపా సభ్యత్వ నమోదులో టాప్‌లో నిలిచిన అయూబ్

### ఎమ్మెల్యే కందికుంట వెంకటపసాద్ నాయకత్వంలో మరింతగా సభ్యత్వ నమోదు చేస్తాం : తెదేపానాయకులు ఆయూబ్‌ఖాన్



**కదిరి టౌన్, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియలో కదిరి పట్టణంలోని నిజాంవలీ కాలనీ 14వార్డుకు చెందిన తెదేపా నాయకులు ఆయూబ్‌ఖాన్ రాష్ట్రంలో 19వ స్థానంలో నిలిచారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారాలోకేష్, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఇచ్చిన పిలుపు మేరకు పార్టీ సభ్యత్వ నమోదులో దూసుకుపోతున్నారు. పట్టణంలోని నిజాంవలీ కాలనీలో ప్రతి గడపకు వెళ్లితెదేపా సభ్యత్వ నమోదు తీసుకోవడం వల్ల కలిగే లాభాలు వివరించడంతో పాటు తెదేపా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు వివరిస్తూ సభ్యత్వ నమోదు చేపట్టినట్లు తెలిపారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల పార్టీ సభ్యత్వ నమోదులో కదిరి నియోజకవర్గాన్ని జిల్లాలో మొదటి స్థానంలో నిపాలన్న ఆశయంతో సభ్యత్వ నమోదు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ నియోజకవర్గ ప్రజలకు నమ్మకం, అభిమానం ఎక్కువ అని.. అందుకే తెదేపా సభ్యత్వం పొందడానికి ముందుకొచ్చారని వివరించారు. ఎమ్మెల్యే ఆశయం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో సభ్యత్వ నమోదులో తనపేరు రావడం సంతోషంగా ఉందని, తమను ముందు ఉండి నడిపిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆశీస్సులతోనే సాధ్యమైందన్నారు.

# ఘనంగా మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

## – కేక్ కట్ చేసిన మాజీ ఎమ్మెల్యే అత్తార్, వైసీపీ నాయకులు

**కదిరిటౌన్, మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలలో భాగంగా శనివారం కదిరి పట్టణంలో వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున నిర్వహించారు. పట్టణంలో వైసీపీ బి.ఎస్. మక్బూల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పాటు వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం కార్యకర్తలకు, నాయకులు కలిసి జై జగన్ అంటూ నానిదాలు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులకు కేక్‌ను పంచి పెట్టారు. ఆపై కార్యాలయంలో రక్తదానం శిభిరం ఏర్పాటు చేయగా.. పలువురు నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి కుటుంబానికి లబ్ది చేకూర్చారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఆరు నెలల్లో ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని, సూపర్ సిక్స్ హామీలు ఏమయ్యాయంటూ ప్రశ్నించారు. ఆరు నెలల్లోనే ప్రజలలో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత నెలకొందని, తెలిపారు. మళ్లీ ఎప్పుడు ఎన్నికల జరిగినా తిరిగి రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, వైసీపీ సీఈసీ



సభ్యులు పూల శ్రీనివాసులురెడ్డి, మాజీ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్, అఖిల్, న్యాయవాది లింగాల లో కేశ్వర్‌రెడ్డి, ప్రణీత్‌కుమార్‌రెడ్డి, కృపాకర్‌రెడ్డి, షేక్ బాబ్‌జాన్, సమీర్‌ఖాన్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు కోసం అర్బన్‌లో విరాళాలు

## – 50వేలు అందజేసిన మాజీ కార్పొరేటర్ సరళ – టార్గెట్ చేరుకునే వరకు నాయకులు కష్టపడాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల నమోదు కోసం అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో విరాళాలు కొనసాగుతున్నాయి. తాజాగా మాజీ కార్పొరేటర్, 43వ డివిజన్ ఇన్చార్జ్ సరళ 50వేల విరాళాన్ని అందజేశారు. అర్బన్ టిడిపి కార్యాలయంలో టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్ కు 43వ డివిజన్ నాయకులతో కలసి అందించారు. మాజీ కార్పొరేటర్ సరళని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభినందించారు. నియోజకవర్గం లోని పలు ప్రాంతాల్లో పార్టీకి సానుభూతిపరులుగా ఉండి.. ఆర్థిక స్తోమత కారణంగా సభ్యత్వాలు నమోదు చేసుకోలేకపోతున్న వారిని గుర్తించాలన్నారు. ఇలాంటి విరాళాల ద్వారా ఎక్కువ మందికి మేలు చేసిన వారు అవుతారని అన్నారు. చాలా మంది సభ్యత్వాల నమోదు చేసుకునేందుకు ఉత్సాహం చూపిస్తున్నారని.. నాయకులు వారి దగ్గరికి వెళ్లి ప్రోత్సహించాలన్నారు. కొన్ని డివిజన్లలో సభ్యత్వాల సంఖ్య తక్కువగా ఉందని.. మనం అనుకున్న లక్ష్యం చేరుకునే వరకు ప్రతి



ఒక్కరూ కష్టపడి పని చేయాలన్నారు. పంచాయతీల పరిధిలో కూడా ఇంకా సభ్యత్వాలు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సల్మాన్, బన్నీ, భరత్, తేజ తదితరులు పాల్గొన్నారు.

## సానేవారిపల్లిలో ఘనంగా జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని అన్ని వర్గాల వారికి నేరుగా సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు అందించడానికి విప్లవాత్మక పథకాలు అమలు చేసిన ఘనత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చెందుతుందని శనివారం మండల పరిధిలోని సానివారిపల్లెలో నిర్వహించిన జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలలో స్థానిక వైకాపా నాయకులు శ్రీనాథ్ గౌడ్ తెలిపారు. శనివారం తానే వారి పల్లెలో జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను వైకాపా నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఆవిష్క రించి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం శ్రీనాథ్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజలకు లబ్ధిదారులకు నేరుగా సకాలంలో అందిం చాలన్న ఆలోచనతో రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సచివాలయం, వాలంటరీ వ్యవస్థను రూపొందించడం జరిగిందన్నారు. మారుమూల గ్రామాలలో రైతులకు, ప్రజలకు సేవలు అందించడానికి రైతు భరోసా కేంద్రాలు, మినీ హెల్త్ క్లినిక్ లు, సచివాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే సుమారు 286 వేల కోట్లకు పైగా సొమ్మును లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా జమ చేయడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు సాంబ శివారెడ్డి, కేశవరెడ్డి, రమణారెడ్డి, మల్లికార్జున, మహేష్ రెడ్డి, చంద్రమౌళి, అంజి, కృష్ణమూర్తి, మహేంద్ర, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.



## హంస వాహనంపై శ్రీ అయ్యప్ప దర్శనం

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్తపల్లి బండపై శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామివారి సన్నిధానంలో శనివారం నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా 6వరోజు హంస వాహనంపై శ్రీమణికంఠస్వామివారిని భక్తుల దర్శనార్థం పుర వీధుల్లో ఊరేగించారని ఆల య నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురు స్వామి తెలిపారు. నవరాత్రి బ్రహ్మోత్స వాలు సందర్భంగా 6వరోజు శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామివారి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేకంగా అలంకరించి హంస వాహనంపై స్వామి వారిని ఎం.కొత్తపల్లి,వడ్డివారిపల్లి, ఓడిచెరువు ఎస్సీ,బిసీ,మైనారిటీ కాలనీ పురవీధుల్లో భక్తుల దర్శనార్థం ఊరేగింపు నిర్వ హించి, భక్తులకు,పుర ప్రజలకు తీర్థ ప్రసాదాలు అందజేశారని ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురుస్వామి తెలి పారు. అయ్యప్ప సన్నిధిలో అన్నదానం మండల కేంద్రంలోని ఎం.కొత్తపల్లి బండపై వెలసిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామివారి సన్నిధానంలో శుక్రవారం స్వర్గస్తులైన గ్రామ పంచాయతీ కార్యదర్శి గోపాల్ నాయక్,రమణమ్మ దంపతుల కుమా రుడు,కుమార్తె ఇరువురు కలిసి అయ్యప్పస్వామి భక్తులకు అన్నదానం భిక్ష ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురుస్వామి తెలిపారు.



## రోడ్డు ప్రమాదంలో మృతులకు నివాళులర్పించిన జడ్పిటిసి..

రొళ్ల మేజర్ న్యూస్: శనివారం తెల్లవారుజామున తిరుపతి నుండి స్వగ్రామానికి తిరుగు ప్రయాణంలో మడకశిర మండలం బుల్లసముద్రం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందడం జరిగినది ఈ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి భౌతిక కాయలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన రొళ్ల జడ్పిటిసి అనంతరాజు అనంతరం ఆయన మాట్లాడుతూ.. చనిపోయిన వారి కుటుంబాలకు క్షతగాత్రులకు ప్రభుత్వం ఆదుకోవాలని తెలియజేశారు అనంతరం తుమకూరు సిద్ధగంగా ఆసుపత్రి ఐసీయూలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి వారు త్వరగా కోలుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నానని జడ్పిటిసి అనంతరాజు తెలియజేశారు.

## ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు



పామిడి, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పామిడిలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద శనివారం మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి జన్మదిన వేడుకలు వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ లక్షలాది మంది ప్రజలకు ఆయన ఓ గుండె ధైర్యమన్నారు. ఆయన విలువలకు కట్టుబడిన నేత అని.. మాటకు కట్టుబడే నేతగా ఉన్నాడు కాబట్టే ప్రజలు ఆయనకు పట్టం కట్టారన్నారు. సీఎంగా పని చేసిన సమయంలో 95 శాతం ఎన్నికల హామీలు నెరవేర్చిన ఘనత దేశంలోనే ఆయనకు మాత్రమే దక్కుతుందన్నారు.. వైసీపీ ప్రభుత్వ హాయంలో పేదల జీవితాల్లో మార్పులు తీసుకువచ్చిందన్నారు. ఐదేళ్ల జగన్ పాలన, ఆరు నెలల కూటమి పాలన తేడా అర్థమవుతోందన్నారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజల కోసం నిలబడే వ్యక్తి జగన్ అన్నారు. విజన్ అంటే 30 ఏళ్ళ తర్వాత మనం ఉంటామో లేదో తెలియని వరకు చేసేది కాదని.. మనం పరిపాలన చేసే సమయంలో ఓ విజన్ తో పనిచేయాలని చేసి చూపిన నేత జగన్ అని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్కట్ చేసి ఒకరికొకరు తినిపించు కుంటూ తమ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మనోహర్రెడ్డి, రామచంద్ర, రాముడుయాదవ్, మహమ్మద్ గౌస్, మధు, తిప్పారెడ్డి పాల్గొన్నారు.

## ఒంటరి మహిళలకు రెండు నెలలకు సరిపడా సరుకులు సహాయం..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురంలోని ఒకటవ రోడ్డులో ఉంటున్న ఒంటరి మహిళ రాజేశ్వరికి రెండు నెలలకు సరిపడా 34 రకాల నిత్యవసర సరుకులు అలాగే ఒక బియ్యం ప్యాకెట్టు ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి అందించారు. రాజేశ్వరి భర్త ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులు గమనించిన నిర్మలమురళి ఆమెకు సహాయం చేసింది. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ సభ్యులు మా చెల్లెలు ప్రవాస భారతీయులు అరుణ పుట్టినరోజు సందర్భంగా వారి భర్త మళ గవేలి లక్ష్మిరెడ్డి సహకారం అందించినట్లు చెప్పారు.



ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ అవసరంలోను ఆపదలోను ఉన్న పేదలకు నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని తెలిపారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. వీలున్న ప్రతి ఒక్కరూ పేదలకు సహాయం చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రూఫ్ టాప్ సోలార్‌పై ప్రజలకు అవగాహన కల్పించండి : డీఈ రమేష్ బాబు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల వ్యాప్తంగా ప్రజలకు రూఫ్ టాప్ సోలార్ పై అవగాహన కల్పించాలని విద్యుత్ అధికారులకు డీఈ జొన్నలగడ్డ రమేష్ బాబు తెలియజేశారు.మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ను శనివారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా డీఈ మాట్లాడుతూ విద్యుత్ వినియోగ దారులకు, ప్రజలకు,రైతులకు విద్యుత్ సిబ్బంది, అధికారులు నిత్యం అందుబాటులో వుండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ట్రాన్స్ కో ఏఈ విజయ్ కుమార్ , విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో పండ్లు పాలు బ్రెడ్లు పంపిణీ




మడకశిర మేజర్ న్యూస్: వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా మడకశిర మండలం ఆముదాలగొంది గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పాలు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేసిన మడకశిర మున్సిపల్ చైర్ పర్సన్ తనయుడు జయరాజ్, మరియు వైస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి,కౌన్సిలర్ అన్సర్ ఖాన్,తిమ్మారెడ్డి సుధీర్ రెడ్డి,సతీష్ కుమార్,హారుణ్,నవీన్ కుమార్,తదితరులు.

# వైసీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడిగా వై.నారాయన రెడ్డి ఎంపిక



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలానికి చెందిన వై.నారాయణరెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అనంతపురం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేశారు.ఈ సందర్భంగా నారాయనరెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధి కోసం పనిచేసినట్లు తెలియజేశారు.తాను పార్టీకి చేసిన సేవను గుర్తించి తనకు జిల్లా రైతు విభాగం జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేసినందుకు ప్రత్యేక కృతజతలు తెలియజేశారు.పార్టీ అభివృద్ధి కోసం రైతుల సమస్యల కోసం ముందుండి పనిచేస్తాననీ తెలియజేశారు.తనకు పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలని తెలియజేశారు.

# మూడు సంవత్సరాల క్రితం కుటుంబానికి దూరంగా ఉండి నేడు కుటుంబానికి దగ్గర చేర్చిన హీరేహాళ్ పోలీసులు

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని పాత హడగలి గ్రామానికి చెందిన తిమ్మారెడ్డి అనే వ్యక్తి మూడు సంవత్సరాల క్రితం ఇంట్లో తగాదాలతో వెళ్లిపోయి నేడు స్వగ్రామానికి తెచ్చి కుటుంబంతో చేర్చిన హీరేహాళ్ పోలీస్ లు. ఈ ఘటనతో పాత హడగలి గ్రామంలో కుటుంబంలో సంతోషం వ్యక్తం చేశారు. తిమ్మారెడ్డి బెంగళూరులో పనిచేసుకుంటూ జీవనం సాగించేవాడు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, సాంకేతిక పరిజ్ఞాన సాయంతో ఆచూకీ తెలుసుకున్న పోలీసులు నేడు ఆ కుటుంబానికి దగ్గర చేర్చారు. దీంతో పోలీసులకు వారి కుటుంబం తరపున కృతజ్ఞతలు తెలిపారని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.



# సెలవు రోజుల్లో వందరోజుల కార్యక్రమాన్ని బహిష్కరిస్తాం : ఏపిటిఎఫ్..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఏపీటీఎఫ్ అనంతపురం జోనల్ సమావేశం సతీష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎపిటిఎఫ్ అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షులు రాయల్ వెంకటేష్ ప్రధాన కార్యదర్శి ఎస్ సి రాజుద్దీన్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి నరసింహులు పాల్గొని ప్రసంగిస్తూ రాష్ట్ర విద్యాశాఖ అధికారులు పదవ తరగతి విద్యార్థుల కోసం అమలు చేస్తున్న నూరు రోజుల శిక్షణా కార్యక్రమం 100 అనే సంఖ్య కోసం సిలబస్ పూర్తి కాకుండానే ప్రారంభించడం రెండవ శనివారం ఆదివారం పబ్లిక్ హాలిడేలో పండుగ రోజుల్లో ఇలా ఏ రోజును కూడా వదలకుండా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం వల్ల సీనియర్లు అయిన పాఠశాల సహాయకులు దీర్ఘకాలిక వ్యాధులతో ఇబ్బంది పడుతున్న మరియు మహిళా ఉపాధ్యాయులు ఎంతో మానసిక ఒత్తిడికి లోనై ఆందోళనకు గురవుతున్నారని తద్వారా ప్రమాదాలకు గురి అయ్యే ప్రమాదం ఉందని ఏ పి టి ఎఫ్ అనంతపురం జిల్లా శాఖ గతంలోనే జిల్లా విద్యాశాఖ అధికారి గారికి సెలవుల్లో నిర్వహించకూడదని ప్రాతినిధ్యం చేసినప్పటికీ ఈ అభ్యర్థనను ఏమాత్రం లెక్కచేయకుండా అధికారులు అలాగే కొనసాగించడాన్ని ఏపిటిఎఫ్ అనంతపురం జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తూ ఒకవైపు ఎస్ఏఎంపి పరీక్షలు పూర్తి చేస్తూ వాటి మూల్యాంకనం పనిలో నిమగ్నమై ఉండగా మరొకవైపు వంద రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం అందులో కూడా ఏలాంటి సెలవులు లేకుండా నిర్విరామంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం వల్ల




తీవ్ర మానసిక వద్దకి గురై బిపి షుగర్లు తెచ్చుకునే దుస్థితి వచ్చిందన్నారు. జిల్లా వ్యాప్తంగా వేలాది మంది ఉపాధ్యాయులు మా సంఘానికి వ్యక్తిగతంగా ప్రాతినిధ్యం చేస్తున్నారని కావున తక్షణమే ప్రభుత్వం సెలవు రోజుల్లో కేటాయించిన ప్రణాళికను ఉపసంహరించుకొని తిరిగి నూతన ప్రణాళికను జారీచేయాలని లేనియెడల మూకుమ్మడిగా సెలవు రోజుల్లో నిర్వహించ తలపెట్టిన 100 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని బహిష్కరిస్తామని తెలిపారు. ఇదేవిధంగా పురపాలక ఉన్నత పాఠశాలలో ప్రమోషన్ల ద్వారా పూర్తి చేయనున్న అన్ని సబ్జెక్టుల పాఠశాల సహాయకులను నింపాలని ఏపీటీఎఫ్ అనంతపురం జిల్లా శాఖ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ కుమార్ రాష్ట్ర కౌన్సిలర్ వెంకటరమణ జిల్లా ఆడిట్ కన్వీనర్ వన్నప్ప జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ తిప్పేస్వామి హనుమంతు గోరంట్ల శ్రీనివాసులు బికేస్ శ్రీనివాసులు భాగ్యరాజ్ ఎల్లప్ప ఫక్రుద్దీన్ సాధిక్ మన్సూర్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సుల కండిషన్ మెరుగుకోసం ప్రత్యేక చర్యలు



కదిరి, మేజర్ న్యూస్: ఏపిఎస్ ఆర్టీస్ బస్సులు మంచి కండిషన్ లో ఇచ్చి ప్రయాణికులకు అంతరాయం లేని ప్రయాణ సౌకర్యం కల్పించుటకు అన్ని చర్యలు తీసుకోవాలని అనంతపురం రీజియన్ మెకానికల్ విభాగం ఇంజనీర్ రమేష్ బాబు తెలిపారు. శనివారం కదిరి డిపో గ్యారేజ్ ను రమేష్ బాబు తనిఖి చేసి, అన్ని విభాగములలో కలియ తిరిగారు. అయిల్ బంకు, టైర్ల సెక్షన్, బ్యాటరీ సెక్షన్, బ్లాక్ స్మిత్ సెక్షన్, పెయిం టింగ్ సెక్షన్, స్టోర్ విభాగం లను తనిఖి చేసి, బస్సుల మెయింటెనెన్స్ కై ప్రత్యేక శ్రద్ద వహించాలని గ్యారేజి ఉద్యోగులకు తెలియ జేసారు. ఇంధన పొదుపులో పాటించాల్సిన మెళుకువ లను డ్రైవర్లకు తెలియజేశారు. ఈ మేరకు ఇంధన పొదుపు తక్కువ గా వస్తున్న డ్రైవర్లకు కౌన్సిలింగ్ చేసి, ఆన్ రోడ్ టెస్టు ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కదిరి డిపో మేనేజరు బి.మైనోద్దీన్, అసిస్టెం ట్ ఇంజనీర్ రామ క్రిష్ణ, స్టోర్ సూపర్వైజరు నబి రసూల్, గ్యారేజి ఉద్యోగులు పాల్గొన్నారు.

# నగరంలో మరోసారి చైన్ స్నాచర్ల హల్ చల్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని 3 టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న టిటిడి కళ్యాణ మండపం ఎదుట శనివారం తెల్లవారుజామున చైన్ స్నాచర్లు హల్ చల్ చేశారు. శనివారం ఉదయం స్థానికంగా నివాసం ఉంటున్న లక్ష్మీదేవి అనే మహిళ మున్సిపాలిటీ నీటిని పట్టేందుకు బయట వేచి ఉండగా ఒక్కసారిగా పల్సర్ ద్విచక్ర వాహనంలో వచ్చిన గుర్తు తెలియని దుండగులు ఆమె మెడలో నుంచి చైన్ లాక్కొని వెళ్లారు. ఆమె గట్టిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల ఉన్నవారు వచ్చి చూసేలోపు వారు ద్విచక్ర వాహనంలో పరారయ్యారు. దీంతో సదరు మహిళ నగరంలోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

# ఆర్ఎంపీ వైద్యంతో వ్యక్తి మృతి..?

పామిడి, మేజర్ న్యూస్ : ఓ ఆర్ఎంపీ వైద్యం వికటించి మరో వ్యక్తి వన్నూరుసాబ్ (57) మృతి చెందిన సంఘ టన శనివారం పామిడిలో చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు... మం డలంలోని ఎద్దులపల్లి గ్రామానికి చెందిన వన్నూరుసాబ్ రెండు రోజులుగా తల నొప్పి, వాంతులు అవుతున్నాయని ఆర్ఎంపీ డాక్టర్ వద్దకు వెళ్లాడు. రెండు రోజుల పాటు ఆ ఆర్ఎంపీ వైద్య సేవలందించాడు. అయినప్పటికీ రోగం నయం కాకపోగా పరిస్థితి విషమిస్తున్నట్లు ఆ ఆర్ఎంపీ వైద్యుడు గమనించాడు. దీంతో వెంటనే ఆ ఆర్ఎంపీ డాక్టర్ పామిడి ప్రభుత్వాసుపత్రికి రెఫర్ చేసి చేతులు దులుపుకున్నాడు. ఆర్ఎంపీ సలహా మేరకు కుటుంబ సభ్యులు హుటాహుటిన ప్రభుత్వాసుపత్రికి తర లిస్తుండగా మార్గమధ్యంలో ఫిట్స్ వచ్చి మృత్యువాతపడ్డాడు. ప్రభుత్వాసుపత్రిలో వన్నూరుసాబ్ను వైద్య సిబ్బంది పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలియజే శారు. మృతునికి గుండెకు సంబంధించిన వ్యాధులు ఉండి ఫిట్స్ రావడంతో మృతి చెందాడని సదరు ఆర్ఎంపీ వైద్యుడు తెలియజేస్తున్నారు. ఈ విషయంపై ఎద్దుల పల్లి పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ను అడుగగా ఆర్ఎంపీ డాక్టర్ పరిస్థితి విషమించడంతో రెఫర్ చేయగా మార్గమధ్యంలో మృతి చెందిన విషయం వాస్తవ మేనన్నారు. గతంలోనూ ఆర్ఎంపీలకు ఎన్నో సలహాలు, సూచనలు తెలియజేసినా పాటించకపోవడం బాధాకరమన్నారు. ఆర్ఎంపీలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# భక్తర హళ్లి లక్ష్మీనరసింహ స్వామి, జిల్లెడగుంట ఆంజనేయ స్వామి హుండీల ఆదాయం లెక్కింపు

మడకశిర, మేజర్ న్యూస్ : మండల పరిధిలో ప్రసిద్ధి చెందిన భక్తర హళ్లి నరసింహ స్వామి , జిల్లెడగుంట ఆంజనేయ స్వామి ఆలయాలలో శనివారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఎండోమెంట్ అధికారులు చేపట్టారు. శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయపు హుండీలో మొత్తము 12,90,268, జిల్లెడ గుంట ఆంజనేయ స్వామి వారి ఆలయ హుండీ లో 8,11,384 రూపాయల ఆదాయం భక్తుల నుండి రాగా మొత్తము 21,01,652 ఆదాయం వచ్చిందని ఎండోమెంట్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం లో అధికారి అక్కిరెడ్డి,ఆలయ అధికారి బి నరసింహ రాజు,బ్రహ్మోత్సవ కమిటి ఛైర్మెన్ బి నర్సీగౌడ్, అర్చకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# వైసీపీ జిల్లా కార్యాలయంలో ఘనంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

## - భారీగా తరలివచ్చిన వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు
## - వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి






**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మధ్య పండుగలా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కట్ చేసి నాయకులు, కార్యకర్తలు సమక్షంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మీడియాతో వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు తమ ఇళ్లల్లో బిడ్డగా భావించి జరుపుకోవడం సంతోషకరమన్నారు. వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఒక ముందడుగు వేసి తమ అభిమాన నాయకుడి పుట్టినరోజు సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. నాడు ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఏ విధంగా ప్రణాళికలు రూపొందించి ప్రజల్లో మన్నన్నలు పొందారే.. అదే తరహాలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో సంస్కరణలు తీసుకువచ్చి... ప్రజల వద్దకే పాలన తీసుకువచ్చి.... అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి...డిపిటి, డిబిటి ద్వారా నేరుగా పథకాల సొమ్మును లబ్దిదారుల ఖాతాల్లో ఎలాంటి అవినీతికి తావులేకుండా అందించారని కొనియాడారు. అధికారం ఉన్నా, లేకున్నా ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన గొప్ప నాయకుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా పరిషత్ చైర్మన్‌పర్సన్ బోయ గిరిజమ్మ,మేయర్ వసీం, డిప్యూటి మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయ్‌బాస్కర్‌రెడ్డిలు, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర నాయకులు అనంత చంద్రారెడ్డి, బీసీ రమేష్‌గౌడ్, పామిడి వీరాంజినేయులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# షకీల్ షఫీ నుంచి ప్రాణహాని ఉంది

## - బిజెపి నేత ఫయాజ్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : తనకు నకిలీ ముతవల్లి షకీల్ షఫీ నుంచి ప్రాణహాని ఉందని బిజెపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఫయాజ్ తెలిపారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈద్గా మసీద్ ముతవల్లి షకీల్ షఫీని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీతో అంటకాగడం షకీల్ షఫీ కు వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. 40 సంవత్సరాలుగా ఒకే కుటుంబం నుంచి ముతవల్లిగా ఎలా కొనసాగుతారని ప్రశ్నించారు. ఈద్గా మసీదుకు సంబంధించిన 40 ఏళ్ల లెక్కాచారం వివరాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

కూటమి ప్రభుత్వంలో ఒక్క రూపాయి అవినీతి కూడా లేకుండా పరిపాలన జరుగుతోందని, నకిలీ ముతవల్లి షకీల్ షఫీని తొలగించకపోతే అవినీతి జరిగినట్టు భావించాల్సి వస్తుందని బిజెపి నేత ఫయాజ్ అన్నారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్.. నకిలీ ముతవల్లి వ్యవహారంలో జోక్యం చేసుకొని, ముస్లిం సమాజానికి న్యాయం చేయాలని కోరారు. తనకు ఎలాంటి ప్రాణ హాని జరిగినా దానికి నకిలీముతవల్లి షకీల్ షఫీ బాధ్యత వహించాలని తెలిపారు.

# సమిష్టిగా కృషి చేసి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలి

## - హిందూపురము పార్లమెంటు సభ్యులు పార్ధసారథి





**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** అందరం సమిష్టిగా కృషిచేసి శ్రీ సత్యసాయి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని దిశా చైర్మన్, హిందూపురం పార్లమెంటు సభ్యులు పార్థసారథి పేర్కొన్నారు.శనివారం కలెక్టర్ కార్యాలయంలో మొదటి జిల్లా అభివృద్ధి సమన్వయ సమావేశం హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్థసారథి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, జిల్లా కలెక్టర్ టిఎస్. చేతన్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, మడకశిర శాసనసభ్యులు ఎంఎస్ రాజు, జడ్పీ సీఈవో వెంకటసుబ్బయ్య, కమిటీ సభ్యులు చక్రవర్ధన్ రెడ్డి, శివశంకర్, మీనాక్షి, రొద్దం నరసింహులు, సువర్ణ, భారతి రామాంజి, నరసింహమూర్తి, రామాంజనేయులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. వ్యవసాయం, ఉద్యాన, ఉపాధి హామీ పథకం, భూగర్భ జల వనరులు, డిఆర్డిఏ, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, నేషనల్ హైవే, స్కిల్ డెవలప్మెంట్, బీసీ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్ తదితర శాఖలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ కరువు ప్రాంతంలో పేదరికం నుంచి ప్రజలు విముక్తి పొందే విధంగా అధికారులు అంకితభావం, చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు అర్హులకు లబ్ధి చేకూర్చేందుకు కృషి చేయాలన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కొళాయి ద్వారా సురక్షితమైన తాగునీరు అందించాలని ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. అర్హులకు పెన్షన్ల పంపిణీ, జిల్లాలో యువతకు ఉపాధి చూపడం, వారి నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, స్వయం ఉపాధి కల్పించడమే ప్రాధాన్యతగా పనిచేయాలని సూచించారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రభుత్వాలు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతోందని, జిల్లా కలెక్టర్ తో పాటు ఆయా శాఖ అధికారులు పథకాల అమలుకు ప్రత్యేక చొరవ చూపాలని దిశా కమిటీ చైర్మన్ విజ్ఞప్తి చేశారు. అజెండా మేరకు చర్చాంశంలో భాగంగా వ్యవసాయానికి సంబంధించి కరువు మండలాలను పెంచాలని ఎంపీ, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి సూచించారు. ఏ ప్రాతిపదికన కరువు మండలాలుగా గుర్తిస్తారో తెలపాలన్నారు. కంది పంట రైతులకు ఇన్సూరెన్స్ వచ్చే అవకాశం ఉందా అని అడిగారు.దీనిపై వ్యవసాయ శాఖ అధికారి సమాధానం ఇస్తూ వర్షపాతం, పంట సాగు విస్తీర్ణం, తేమ సూచిక ను బట్టి, హైడ్రాలజీ ఇండెక్స్ ద్వారా కరువు మండలాలుగా గుర్తించడం జరుగుతుందన్నారు. భూగర్భ జల వరుల శాఖకు సంబంధించి జిల్లాలో అత్యధిక భూగర్భ జలాలు వినియోగించుకునే ఆయా మండల గ్రామాల వివరాలు తెలపాలన్నారు. ఉద్యాన శాఖకు సంబంధించి ఉద్యాన పంటకు సంబంధించి జిల్లాలో టమోటా పంట అధిక విస్తీర్ణంలో సాగులో ఉందని, హిందూపురం పార్లమెంట్ పరిధిలో టమాట ప్రాసెసింగ్ యూనిట్ నెల కోల్పడానికి, కర్ణాటకలోని కోలార్ ప్రాంతంలో ఉద్యాన- పరిశ్రమల శాఖ అధికారులు సంయుక్తంగా సందర్శించి సాధ్య సాధ్యాలను పరిశీలించి నివేదికను సమర్పించాలన్నారు. 2014 - 2019 వరకు జిల్లాలో జరిగిన ఉపాధి హామీ పనుల వివరాలు అలాగే పెండింగ్ బిల్లుల వివరాల గురించి డ్వామా పీడీ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ప్రతి మండలానికి ఎన్ఆర్ఈజీఎస్ నిధులను సమానంగా పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని దిశ కమిటీ చైర్మన్ ఆదేశించారు. జిల్లాలో గోకులం షెడ్లు నిర్మాణం కొరకు వచ్చిన దరఖాస్తులన్నీ క్షుణ్ణంగా పరిశీలించి అర్హుల జాబితా సిద్ధం చేయాలని పిడిని ఆదేశించారు. 2014 నుంచి 2019 వరకు గోకులం షెడ్లు మంజూరు కాబడిన వాటిని గత ప్రభుత్వం రద్దు చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం వాటిని తిరిగి పున: ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సంబంధిత మండల అధికారులు అర్హుల జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు. హిందూపురం ప్రాంతంలో అర్హత కలిగిన చేనేత కార్మికులకు, డప్పు- చర్మ కళాకారులకు పెన్షన్లను మంజూరు చేయాలని ఆదేశించారు. మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాట్లాడుతూ డిఆర్డిఎ ద్వారా అర్హులకు పెన్షన్లను మంజూరు చేయాలని,అనర్హులను తొలగించే ముందు వాటి కారణాలు ప్రజలకు తెలియజేసే విధంగా సమావేశం ఏర్పాటు చేసి పెన్షన్లను తొలగించాలన్నారు. ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ప్రజలకు మేలు చేకూర్చే బాధ్యతను వివిధ పథకాల ద్వారా అధికారులు తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో సుస్థిర ఆస్తులు సమకూర్చడమే లక్ష్యంతో ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన నిధులను ఖర్చు చేయాలని, పార్టీలకు అతీతంగా నిష్పక్షపాతంగా అధికారులు ప్రజలకు సేవలు అందించాలన్నారు. సదరం సర్టిఫికెట్ల ఉన్న లోపాలను గుర్తించి (స్లాట్) తదితర అంశాలు జిల్లాలోనే మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిసిహెచ్ కు సూచించారు.అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ సంక్షేమ అభివృద్ధి పనులు పారదర్శకంగా నిర్వహించాలని, ప్రతి పథకానికి సంబంధించి నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడానికి అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ముఖ్యమంత్రి ప్రజా సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా అమలు చేస్తున్న కార్యక్రమాలన్నీ విజయవంతంగా చేసేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు- అధికారులు సమన్వయంతో పని చేసి జిల్లాను ప్రథమ స్థానంలో ఉండేలా కృషి చేయాలని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీలు రమణారెడ్డి, చక్రవర్ధన్ రెడ్డి, కవిత, ముదిగుబ్బ ఎంపీపీ పలు సమస్యలను సమీక్ష సమావేశంలో విన్నవించారు.



# విద్యా మండలిలో ప్రైవేటు కాలేజీల వారిని సభ్యులుగా నియమించరాదు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఇంటర్మీడియట్ విద్యా మండలిలో కార్పొరేట్ విద్యాసంస్థ నారాయణ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లను నామినేటెడ్ సభ్యులుగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని ఆల్ ఇండియా డెమొక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్) రాష్ట్ర కార్యదర్శి ఇ.మహేష్ ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యా మండలి పునర్వ్యవస్థీకరణలో భాగంగా నూతన ఇంటర్మీడియట్ విద్యా మండలి ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆశ్చర్యకరంగా కార్పొరేట్ విద్యాసంస్థ అయిన నారాయణ జూనియర్ కళాశాల ప్రిన్సిపాళ్లను మండలిలో నామినేటెడ్ సభ్యులుగా నియమించింది. నేడు ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విద్యా వ్యాపారీకరణ విధానాల మద్దతుతో నారాయణ, చైతన్య తదితర కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలు కోట్ల రూపాయల ఫీజులను తల్లిదండ్రుల నుండి దోచుకొని, ఇంటర్ విద్యా రంగాన్ని భ్రష్టు పట్టించాయి. ఈ సంస్థలు ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యామండలి నిబంధనావళికి అనుగుణంగా కాలేజీ సమయాన్ని, బోధనా పద్ధతులను, ఫీజుల నియంత్రణను అమలు చేయడం లేదు. ఈ సంస్థల పచ్చి వ్యాపార వైఖరి వలన విద్యార్థులపై మార్కుల, ర్యాంకుల పోటీ వలన, తప్పుడు బోధనా పద్ధతులు, నిరంతర టెస్టుల వలన విద్యార్థులపై వత్తిడి విపరీతంగా ఉంది. ఇక్కడ చదువులు కేవలం మెడికల్, ఇంజినీరింగ్ వంటి ప్రవేశ పరీక్షల కసరత్తుగా తయారయ్యాయి. కారణంగా విద్యార్థుల ఆత్మహత్యలు ప్రతి ఏడూ పెరుగుతున్నాయి. ఇలాంటి విద్యా సంస్థలతో సలహాలు తీసుకొని ప్రభుత్వ ఇంటర్ కాలేజీలలో విద్యా బోధనను మెరుగుపరుస్తామని, ఉత్తీర్ణత శాతాన్ని పెంచుతామని ప్రభుత్వం ప్రకటించడం అసంబద్ధం. ప్రస్తుతం ఏకంగా నారాయణ కాలేజీల ప్రిన్సిపాళ్లను ఇంటర్ విద్యామండలికి నామినేట్ చేయడం చాలా అభ్యంతరకరం. ఇది విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా కాకుండా స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం తీసుకున్న నిర్ణయం. భవిష్యత్తులో ప్రభుత్వ ఇంటర్ కాలేజీలలో కూడా విద్యార్థుల ఆత్మహత్యలు జరిగే పరిస్థితులు వస్తాయి.కావున విద్యను మార్కెట్లో వ్యాపార సరుకుగా చేసుకుని అధిక లాభాలను గడిస్తున్న నారాయణ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లను ఇంటర్మీడియట్ విద్యా మండలి నామినేటెడ్ సభ్యులుగా నియమించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. తక్షణం సంబంధిత ఉత్తర్వులను రద్దు చేయాలని, విద్యావేత్తలను, మేధావులను, అధ్యాపక వర్గాల ప్రతినిధులను నియమించాలని ఏఐడీఎస్ ఓ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది.

# 7న వదాన్య సొసైటీ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్




కొత్తచెరువు, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు మండల కేంద్రంలో వదాన్య సొసైటీ ఆధ్వర్యంలో జరిగే టాలెంట్ టెస్ట్ -2024 సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు గా వదాన్య ఫౌండర్ అశోక్ పడపాటి తెలిపారు. కొత్తచెరువు లోని 7 పరీక్ష కేంద్రాల లో జరిగే ఈ జిల్లా స్థాయి పరీక్ష కి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు 3వేల మందికి పైగా హాజరుకానున్నారు. పరీక్ష కేంద్రాల దగ్గర హెల్ప్ డెస్క్ లు ఏర్పాట్లు చేసినట్టు గా తెలిపారు. అన్ని మండల కేంద్రంలో నుంచి బస్సు సౌకర్యం తో పాటు ఎటువంటి సమస్య లేకుండా ప్రభుత్వ యంత్రాంగం తో కలిసి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలిపారు. ఈ సమావేశం లో వదాన్య ఫౌండర్ అశోక్ , వదాన్య మిత్ర బృందం తెలిపారు.

# ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద శనివారం మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు వైకాపా శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, అనంతరం ప్రజా సంక్షేమం కోసం ఆలోచించే జననేత జగనన్న జన్మదిన పురస్కరించుకుని కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, చిదానంద రెడ్డి, మైనార్టీ నాయకులు బాబా ఫక్రుద్దీన్, నిజాం, ఎంపీటీసీ హిమదర్ రెడ్డి, రామ్ దేశాయి నరసింహారెడ్డి, పూల శీను, చంద్ర మోహన్, ప్రకాష్, హరి నాథ్, సూర్యనారాయణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



నల్లమాడ, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నల్లమాడలో ఆ పార్టీ శ్రేణులు దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. నాయకులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకను మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సోదరుడు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వ ర్యంలో నిర్వహించారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. మండల కన్వీనర్ కె సూర్య నారాయణ, నాగరాజు నాయుడు, నాగరాజు, బొగ్గలపల్లి గంగిశెట్టి, బొజ్జ నాయక్, ప్రతాప్ నాయక్, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# బీటీ ప్రాజెక్టు సాగునీటి కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం

- ప్రాజెక్టు కమిటీ అధ్యక్షుడిగా కాలవ నాగరాజు, ఉపాధ్యక్షుడిగా సుభాన్ ఎన్నిక

- సజావుగా ఎన్నికలు నిర్వహించిన అధికారులు - ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కావవ



రాయదుర్గం, మేజర్ న్యూస్ : రాయదుర్గం నియోజకవర్గం , గుమ్మగట్ట మండలంలో ఆయకట్టు రైతులకు వరప్రదాయిని అయిన బీటీ ప్రాజెక్టు సాగునీటి కమిటీ ఎన్నికలు శనివారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఏకగ్రీవంగా జరిగాయి. నీటిపారుదల శాఖ అధికారులు, ఎన్నికల అధికారులు హాజరు కాగా, రాయదుర్గం ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. బీ టీ ప్రాజెక్టు కమిటీ ఎన్నికల్లో అధ్యక్షుడిగా గుమ్మగట్ట మండలం కలుగోడు గ్రామానికి చెందిన కాలవ నాగరాజు, ఉపాధ్యక్షుడిగా బ్రహ్మసముద్రం మండలం బుడిమేపల్లి కి చెందిన సుభాన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సాగునీటి సంఘం అధ్యక్షులు, కమిటీ మెంబర్లను చేతులెత్తే పద్ధతి ద్వారా ఎన్నుకున్నారు. ప్రాజెక్ట్ కమిటీలో ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యక్షులు రెండేళ్ల పాటు పదవిలో కొనసాగనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులనుమరియు కమిటీ సభ్యులకు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, ఎన్నికల అధికారులు మరియు తెలుగుదేశం నాయకులు ప్రత్యేక అభినందనలు తెలియ జేశారు. వారు కూడా ఎమ్మెల్యే కు, అధికారులకు పార్టీ నాయకుల కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కాలవ మీడియా సమావేశంలో మాట్లాడారు.రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజక వర్గాల్లోని గుమ్మగట్ట, బ్రహ్మసముద్రం మండలాల రైతులకు వరప్రదాయనిగా వేదవతి నదిపై ఉన్న బీటీ ప్రాజెక్టు సాగునీటి కమిటీ ఎన్నికలు జరగడం ఈ ప్రాంత అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. రెండు నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం లభించిందన్నారు. ఆయకట్టుకు సాగునీరు అందించే బీ టీ ప్రాజెక్టుకు గత 20 ఏళ్లుగా కర్ణాటక ఎగువ ప్రాంతంలోని వాణి విలాస్ డ్యామ్ నుంచి అరకొరగా నీళ్లు రావడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. 2014-15 మధ్యకాలంలో %దీూ% కి పూర్వ వైభవం తీసుకురావాలని, ఎగువ ప్రాంతాల్లో కర్ణాటకలో చెక్ డ్యాములు, చిన్నచిన్న ఆనకట్టలు నిర్మించడంతో, ప్రత్యామ్నాయంగా జీడిపల్లి నుంచి బీటీపీకి కృష్ణ జలాలు తీసుకొని రావాలని, తీవ్రంగా వెనుకబడిన ఈ ప్రాంత రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అప్పట్లో రూ. 968 కోట్లు విధులు మంజూరు చేసి, స్వయంగా బీటీపీకి వచ్చి పనులు ప్రారంభించారన్నారు. అప్పట్లో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 35 శాతం పనులు పూర్తి కాగా, 2019లో వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం బీటీ ప్రాజెక్టును పట్టించు కోలేదన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో నాతో పాటు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్ర బాబు , జీడిపల్లి నుంచి బిటి ప్రాజెక్టు ఎత్తిపోతల పథకం పనులు చేపట్టాలని పలుమార్లు అసెంబ్లీలో లేవనెత్తినట్లు తెలిపారు. స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి బీటీ ప్రాజెక్టుకు కృష్ణా జలాలు తరలించే పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశామన్నారు. దీంతో ఈ ప్రాంతానికి కృష్ణా జలాలు వస్తాయని రైతుల ఆశలు చిగురించడంతో ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. గత నెల 30వ తేదీన అనంతపురం జిల్లా పర్యటన సందర్భంగా బొమ్మనహాళ్ మండలం నేమకల్లు గ్రామంలో నిర్వహించిన పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు బిటి ప్రాజెక్టుకు కృష్ణ జలాలు తరలించే పనులు త్వరలో చేపడతామని ప్రకటించారని కాలవ పేర్కొన్నారు. రైతుల మేలుగోరే ప్రభుత్వం టీడీపీ మాత్రమే అని , ఇది రైతులు గుర్తించాలని ఆయన రైతులను కోరారు.

# ఘనంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు శనివారం మండల వ్యాప్తంగా వైకాపా శ్రేణులు ఘనంగా నిర్వహించారు. స్థానిక విశాల్టర్ వద్ద గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం సమీపాన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటాన్ని ఆవిష్కరించి భారీ కేక్ కట్ చేసి ప్రజలకు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్లు అందజేశారు. మండల పరిధిలోని సానే వారి పల్లి లో వైకాపా నాయకుల ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించి, మిఠాయిలు పంపిణీ చేశారు. స్థానిక వైకాపా నాయకులు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని స్థాయిలో రాష్ట్రంలోని అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి ది అన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల వారికి సుమారు 2,83, 866 కోట్ల రూపాయలు నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకి అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. ప్రతి ఒక్కరికి క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ సేవలు అందించడానికి విప్లవాత్మకంగా గ్రామ సచివాలయాలు, వాలంటరీ వ్యవస్థను రూపొందించడం జరిగిందన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి వైకాపా ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ సివి నారాయణరెడ్డి, మాజీ కన్వీనర్ ఇందుకూరు నారాయణరెడ్డి, మల్లాగుండ్ల భాస్కర్, ముదిగుబ్బ సర్పంచ్ లక్ష్మీదేవి చంద్రాయుడు, సర్పంచ్ లు శివారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వెంగల్ రెడ్డి, లోకేష్, కసిరెడ్డి కృష్ణారెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, పరంధామ రెడ్డి, చిన్న బాలముని, తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం జిల్లా జూడో అసోసియేషన్ అడ్హాక్ కమిటీ ఎన్నిక



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జూడో అసోసియేషన్ అనంతపురం జిల్లా నూతన హడ్ హాక్ కమిటీని శనివారం స్థానిక మున్సిపల్ గెస్ట్ హౌస్ లో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఇప్పటివరకు జూడో అసోసియేషన్ అనంతపురం జిల్లా అధ్యక్షులుగా ఉన్న కేఎన్ బాబు, అసోసియేషన్ సభ్యులను తొలగించి అనంతపురం జిల్లాలో నూతన జూడో కార్యకలాపాలు నిర్వహించేందుకు హడ్ హక్ కమిటీని ఎన్నుకున్నారు. జిల్లాకమిటీ సభ్యులు గా ఎన్.గోవింద్ కన్వీనర్, కో కన్వీనర్లుగా పండిట్ విక్టర్, నక్కల రామాంజనేయులు ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీ మాత్రమే అనంతపురం జిల్లా జూడో జట్లను జాతీయ, రాష్ట్ర జూడో టోర్నమెంట్లకు , జిల్లాలో జరిగే జూడో కార్యకలాపాలకు పంపే హక్కు ఉందనీ రాష్ట్ర జూడో అసోసియేషన్ అధ్యక్షుడు గణేష్, సెక్రటరీ సుబ్బారావు లు సమావేశంలో తీర్మానించారు. ఈ కార్యక్రమానికి అబ్జర్వర్ గా రాష్ట్ర జూడో అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ భాస్కర్ నాయుడు పాల్గొన్నారు.

# తుంగభద్ర ఎగువ కాలువ ఆధునీకరణ పనులకు రూ. 500 కోట్లు మంజూరు చేయాలి..

## – హంద్రీనీవా కాలువకు కాంక్రీట్ పనులు వద్దు – సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంత, సత్యసాయి జిల్లాలో తాగు, సాగునీటి అవసరాలు, భూగర్భ జలాల పెంపుకు ఎంతో దోహదపడుతున్న తుంగభద్ర ఎగువ కాలువ ఆధునీకరణకు వెంటనే రూ.500 కోట్లు మంజూరు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ డిమాండ్ చేశారు. స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్, జిల్లా కార్యదర్శి సి. జాఫర్, జిల్లా సహాయ కార్యదర్శులు పి నారాయణస్వామి, సి. మల్లికార్జున, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి. జగదీష్ మాట్లాడుతూ. తుంగభద్ర ఎగువ కాలువ ఆధునికరణ కోసం ఇంతవరకు కూటమి ప్రభుత్వం చేపట్టడం లేదన్నారు. ఆధునికరణ చేయడానికి రూ. 500 కోట్లు కావాల్సి ఉందన్నారు. ఆధునికరణ చేయడం వలన 30 టీఎంసీల నీళ్లు వస్తుంది అని దాని ద్వారా కర్నూలు, అనంతపూర్,కడప జిల్లాల్లో తుంగభద్ర జలాలు పంపడానికి సాధ్యమవుతుందన్నారు. దీనివలన చివరి ఆయకట్టు వరకు నీరు అందుతుందన్నారు. దీనికి రూ. 36 కోట్లు ఇవ్వడం వలన కాంట్రాక్టు జోబు నింపడానికే తప్ప పూర్తిస్థాయిలో ఆధునికంణ చేయడానికి ఏమాత్రం ఉపయోగపడదు అన్నారు. కరువు ప్రాంతమైన అనంత, సత్యసాయి జిల్లాల్లో ప్రతి ఏడాది తక్కువ వర్షపాతంతో రైతుల నష్టపోతున్నారన్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత పోలవరం ప్రాజెక్టులపై ప్రాధాన్యత ఇస్తున్నారు తప్ప అనంత సత్యసాయి జిల్లాల ప్రాజెక్టుపై ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. జిల్లాలో ముఖ్యమైన నాయకులు మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు, ప్రస్తుత ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవులు, చంద్రబాబుతో చర్చించి ఆధునీకరణ కోసం రూ. 500 కోట్లు విడుదల చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. హంద్రీనీవా కాలువ వెడల్పు చేయడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. హంద్రీనీవా కాలువ ఆధునీకరణ చేసే నేపథ్యంలో అంతా కూడా కాంక్రీట్ వేయడం పూనుకోవడంవల్లన భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి అన్నారు. సెకండ్ ఫేస్ వర్క్ లో కాంక్రీట్ వేయకుండా నిలిపివేయాలని దీనివలన భూగర్భ జలాలు అభివృద్ధి చెందుతుందన్నారు. రాయదుర్గం, కళ్యాణ్ దుర్గం జీడిపల్లి రిజర్వాయర్ నుంచి నీరు అందించి కాల్వ అభివృద్ధి చేయాలన్నారు. మూడు లక్షల 50 వేలు ఎకరాలకు హెచ్ఎసి కాల్వ ద్వారా రెండు లక్షల ఎకరాలకు నీరు అందించాలని సిపిఐ డిమాండ్ చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవడానికి సిపిఐ, రైతు సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ద్వారా గ్రామీణ స్థాయిలో నివాసం ఉన్నవారికి మూడు సెంట్లు, పట్టణంలో ఉండే వారికి రెండు సెంట్లు ఇస్తూ ఇల్లు నిర్మాణానికి రూ. 5 లక్షల ఇవ్వాలని సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు. గత ప్రభుత్వం జగన్ ఆదానితో ఉన్నటువంటి ఒప్పందం సెగి ద్వారా సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ రద్దు చేయాలన్నారు. 25 సంవత్సరాల అగ్రిమెంట్ చేసుకోవడంతో ఒక లక్ష యాభై ఆరు కోట్ల ప్రజలపై భారం పడుతుందన్నారు. ప్రస్తుతం కరెంట్ బిల్లులో అనేక చార్జీలు కలుపుతూ చార్జీలు పెంచడం జరిగిందన్నారు. జనవరి 2 నుంచి 11వ తేదీ వరకు కరెంటు చార్జీలు తగ్గించాలని గ్రామ సచివాలయాలు, మండల ఎమ్మార్వో, కలెక్టర్ కార్యాలయం వద్ద సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ భారతదేశంలో స్థాపించి 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 సంవత్సరాలు సందర్భంగా దేశవ్యాప్తంగా 100 సంవత్సరాల శతవార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని సిపిఐ నిర్ణయించడం జరిగిందన్నారు. డిసెంబర్ 26వ తేదీన అన్ని ప్రాంతాలలో సిపిఐ జెండా ఆవిష్కరణ చేసి ఊరేగింపులు, బహిరంగ సభలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, నగర కార్యదర్శి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

నల్లచెరువు, మేజర్ న్యూస్ : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మాజీ సర్పంచ్ రవి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తన నివాసం నుంచి బస్టాండ్ కూడలికి కార్యకర్తలు, నాయకులు కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ కూడలిలో ఉన్న దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేకు కోసి ఒకరికొకరు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ సర్పంచ్ రవి కుమార్ రెడ్డి మాట్లాడుతూ దివంగత నేత రాజశేఖర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల పట్ల నిరంతరం పోరాడుతున్న నేత అని, పార్టీని ప్రారంభించిన పదేళ్ల లోని తాను అనుకున్నది ప్రజలకు చేసి చూపించిన నేత వైఎస్ జగన్ అన్నని, లక్షలాది మంది ప్రజలకు ఆయన ఓ గుండె ధైర్యం అని, ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో 95 శాతం ఎన్నికల హామీలు నెరవేర్చిన ఘనత జగనన్నదని, వైసీపీ ప్రభుత్వ హయాంలో పేదల జీవితాల్లో మార్పు తీసుకువచ్చిం దన్నారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లు కోనపల్లి నరసింహారెడ్డి, సద్దపల్లి సుమియా, కోనపల్లి రమణారెడ్డి, సర్పంచులు హైటెక్ రమణ, యూసుఫ్, మాజీ సర్పంచ్ బొమ్మిరెడ్డి నరసింహా రెడ్డి, మాజీ సింగల్ డైరెక్టర్లు గోవింద్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఆనంద్ రెడ్డి, మాజీ సర్పంచ్ రమణారెడ్డి, మాధవరెడ్డి, తిరుపాల్ రెడ్డి , కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ పి. రామలక్ష్మమ్మ, ఆదిమూర్తి, వెంకట్ రెడ్డి, చెన్నకేశవరెడ్డి, వీరారెడ్డి, జెసిబి సూరి, నరేష్, కళ్యాణ్ , మహేష్ రెడ్డి, బసిరెడ్డి వీరారెడ్డి, జయరాం రెడ్డి, దేవరింటి ఈశ్వర్ రెడ్డి, కరివేపాకు శంకర్, వెంకటేష్, మన్సూర్, ఖాదర్ బాషా, ఇర్ఫాన్ , రియాజ్, దావూద్ , అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ఎంపీటీసీ సతీమణి మృతికి, సంతాపం తెలిపిన విప్ కాలవ



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని మురడి గ్రామానికి చెందిన తెదేపా నాయకుడు, ఎంపిటిసి సభ్యుడు తలారి గంగాధర సతీమణి లక్ష్మి అనారోగ్య కారణాలవల్ల శుక్రవారం బెంగళూరులో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు మురడి గ్రామానికి శనివారం వెళ్లి తన ప్రగాఢ సానుభూతి సంతపని తెలియజేసి ఎంపీటీసీ గంగాధర్ ను ఓదార్చి సతీమణి లక్ష్మీకి నివాళులర్పించారు. మండల వ్యాప్తంగా తెదేపా శ్రేణులు కదిలి వచ్చి గంగాధర్ ను ఓదార్చారు. మండల కన్వీనర్ హనుమంత్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కాదలూరు మోహన్ రెడ్డి, మండల నాయకులు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## కుమ్మరవాండ్లపల్లిలో జాతీయ వినియోగ దారుల దినోత్సవం వారోసత్సవాలు

కదిరి రూరల్, మేజర్ న్యూస్: కదిరి రూరల్ మండలంలోని కుమారవాండ్లపల్లి హై స్కూల్ నందు శనివారం కదిరి రెడ్స్ సంస్థ వారి అధ్యర్య ములో జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి రెడ్స్ డైరెక్టర్ భానుజా, డిప్యూటి తహసిల్దార్ సురేంద్ర పాల్గొన్నారు. సంస్థ అధ్యక్షురాలు భానుజా మాట్లాడుతూ 1986 వ సంవత్సరం డిసెంబర్ 24 వతేదిన భారత పార్లమెంట్ ఈ చట్టాన్ని ఆమోదించడం జరిగిందని, 2019 వ సంవత్సరం ఆమెన్ మెంట్ చేయ డం జరిగిందన్నారు. అందువల్ల ప్రతి సంవత్సరం డిసెంబర్ 21 వ తేది నుండి డిసెంబర్ 24 వ తేది వరకు వినియోగదారుల వారోసత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అని ఈ చట్టం ద్వార వినియోగదారుని హక్కులు కల్పించడం జరిగింది ఒక వస్తువు కొనే తప్పుడు నాణ్య త ధర చూసుకోవాలి వస్తువు కొనేటప్పుడు బిల్స్ తీసుకోవాలి వస్తువులు బాగలేకపోతే వినియోగదారుల కోర్టు ద్వారా నష్ట పరిహారం పొందవచ్చు అని వివరించారు. డిప్యూటి తహసిల్దార్ సురేంద్ర మాట్లాడుతూ ప్రతి రోజు వినియోగ దారుడు చాలా వస్తువులు కొనుగోలు చేస్తున్నారు.నాణ్యమైన వస్తువులు ఎంపిక చేయలేక పోతున్నా రన్నారు. అందువల్ల అందరికి ఈ చట్టం 2019 అమిన్మేంట్ జరిగిందని, ఈ చట్టం పైన అవగాహన కలిగి ఉండాలని వినియోగదారుల రక్షణ చట్టం 2019 యొక్క స్పూర్తి ని అర్థం చేసుకొవాలి అక్రమ వ్యాపార విధానాలు బారిన పడకుండా మోసపూరిత ప్రకటనలచే ప్రభావితం కాకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, రెడ్స్ కోర్డినేటర్ ఎల్లప్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా మ్యాథ్స్ డే




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురంలోని ఆదిమూర్తి నగర్ 9వ బ్రాంచిలో ఘనంగా మ్యాథ్స్ డేను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎజీమ్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు. విద్యార్థులకు మ్యాథ్స్ పైన ఆసక్తి వచ్చేలా రామానుజున్ గురించి, అతను చిన్న వయస్సులో చేసిన ఎన్నో ఆసక్తికరమైన విషయాలను విద్యార్థులకు తెలియచేసారు. అలాగే 1729 అనే నెంబర్ ఎలా వచ్చిందో విద్యార్థులకు చిన్న విశ్లేషణ ధ్వారా వివరించారు. ఏజీఎం సుబ్బారెడ్డి బ్యూటీ అఫ్ మాత్ అనే పదానికి ఒక ఉదాహరణగా వివరించారు. పిల్లలు మ్యాథ్స్ మోడల్స్ ఛార్ట్స్, క్విజ్ లలో పాల్గొన్నారు. అందులో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ఎజీఎమ్ బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శాంత, డిస్ట్రిక్ట్ కో- ఆర్డినేటర్ తిరుమలేశ్వర రెడ్డి, డీన్ గంగాధర, ప్రైమరీ జోనల్ ఇంచార్జి పూజ, ప్రైమరీ ఇంచార్జి దీప ప్రీ-ప్రైమరీ ఇంచార్జి బతుల్, మ్యాథ్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎల్ ఎం మోహన్ రెడ్డి నివాసంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

అనంతపురం సిటీ మేజర్ న్యూస్ : మాజీ ముఖ్య మంత్రి ,వైస్సార్సీపీ అధినేత వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి 52 వ జన్మదిన వేడుకలను అనంతపురం లోని యల్ యమ్ మోహన్ రెడ్డి క్యాంప్ ఆఫీసు లో తాజా మాజీ గ్రంధాలయచైర్మన్ ఉమా మోహన్ రెడ్డి, వైస్సార్సీపీ రాష్ట్రకార్యదర్శి యల్ యమ్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో వైయస్ జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రతి కుటుంబానికి లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించి ఆర్థిక అభివృద్ధికి దోహదం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జగన్ అభిమాన సంఘం అధ్యక్షులు నీరుగంటి నారాయణ రెడ్డి, మాజీ పి పి రమణారెడ్డి , జగన్ అభిమానులు పాల్గొన్నారు.



# జనహృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు..

- రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే మళ్ళీ జగన్ను సీఎంని చేసుకుందాం..
- వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి.. - అన్ని వర్గాలకు అండగా నిలిచేది వైసీపీ ప్రభుత్వమే..
- వైసీపీ జిల్లా టాస్క్ ఫోర్స్ సభ్యులు బీసీ రమేష్ గౌడ్ - నగరంలో పలు సేవా కార్యక్రమాలు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జన హృదయ నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను అనంతపురం నగరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా టాస్క్ ఫోర్స్ సభ్యులు బీసీ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైయస్ జగన్ పుట్టినరోజు సందర్భంగా బీసీ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో నగరంలోని కమల నగర్ లో వృద్ధాశ్రమంలో దుప్పట్లు, పండ్లు పంపిణీ.. అలాగే మారుతి నగర్ లోని వృద్ధాశ్రమంలో నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు నాయకులు తమ ఇంటిలో సొంత బిడ్డ జన్మదిన జరుపుకున్నట్లు వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారన్నారు. వైఎస్ జగన్ పరిపాలనలో రాష్ట్రంలోని ప్రతి పేదవాడు సంతోషంగా ఉన్నారని తెలిపారు. గడిచిన ఆరు నెలల్లో టిడిపి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలందరూ అల్లాడుతున్నారన్నారు. ప్రజలందరూ ఇది గమనించాలని కూటం టిడిపి ప్రభుత్వానికి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి తేడా గమనించాలన్నారు. అందుకే మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందామని తెలియజేశారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే అభివృద్ధి సంక్షేమం పరుగులు పెడుతుందన్నారు. అనంతరం వైసీపీ జిల్లా టాస్క్ ఫోర్స్ సభ్యులు బీసీ రమేష్



గౌడ్ మాట్లాడుతూ.. పండగ వాతావరణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైసిపి నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి ఘనంగా జరుపుకోవడం జరిగిందన్నారు.

అలాగే వివిధ సేవా కార్యక్రమాల ద్వారా జగన్కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందన్నారు. వైయస్ జగన్ తన ప్రజాక్షేత్రంలో ఒక నాయకుడిగా కాకుండా ఒక సేవకుడిగా నిరంతరం ప్రజల పక్షాన నిలబడినటువంటి గొప్ప నాయకుడుగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిలిచారన్నారు. వైఎస్ జగన్ గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ప్రజాసంకల్పయాత్ర ద్వారా దాదాపు 3648 కిలోమీటర్లు పాదయాత్ర చేసి అన్ని వర్గాల వరకు నేనున్నానంటూ భరోసా కల్పించారన్నారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసినప్పటి నుండి రాష్ట్రంలో ఏ పిల్లవాడు కూడా చదువుకు ఇబ్బంది పడకూడదు, ప్రతి పేద పిల్లవాడు ప్రపంచంతో పోటీ పడాలని ఉద్దేశంతో దేశంలో ఎక్కడా లేనటువంటి విద్యా విప్లవాన్ని సృష్టించిన ఒక మహోన్నత వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. అలాగే వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి ఏ ఒక్క పేదవాడు కూడా ఆరోగ్య విషయంలో ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో ప్రతి పేదవాడి ఇంటి ముంగిటికే వైద్య సేవలను తీసుకువచ్చారన్నారు. రాష్ట్రంలో ఎప్పుడూ లేనటువంటి విధంగా నిరుద్యోగులకు లక్షలాది ఉద్యోగాలు కల్పించి, నిరుద్యోగులకు నేనున్నానంటూ ధైర్యాన్ని కల్పించినటువంటి వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్న అన్నారు. అలాగే రైతన్నలకు తోడుగా ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు నిర్మించి రైతుల ముంగిటికే రైతుల ఇంటిముంగిడికే సేవలు అందించారన్నారు. జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ పాలనను, అభివృద్ధి, ఆలోచన విధానాలు ఇతర రాష్ట్రాలు కూడా పాటించే విధంగా విజయం తీసుకొచ్చారన్నారు.

చంద్రబాబు విజన్ అంటే 2020, 2047 కాదయ్యా.. విజన్ అంటే రాష్ట్రంలో ప్రతి పేదవాడు ఒక్క అభివృద్ధి, అన్ని వర్గాల వారి సంక్షేమం, భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు అనంత చంద్రారెడ్డి, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సాకే చంద్రశేఖర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎగ్గుల శ్రీనివాసులు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లబ్బే రాఘవ, మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి రెడ్డి, వైసీపీ నాయకులు కట్టుబడి తానీష, శివారెడ్డి, హేమ కిరణ్, మణికంఠ, హిదయతుల్లా, బెస్త వెంకటేష్, భాస్కర్ గౌడ్, అచ్యుత ప్రసాద్, వెంకటేష్, దూదూ, యూనస్, బాలాజీ, శోభ, చంద్రాయుడు, తదితర వైసీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెన్నా సిమెంట్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదంలో మృతిచెందిన శివకేశవ కుటుంబానికి లక్ష రూపాయల పరిహారం అందజేత

- క్రిష్టిపాడు గ్రామంలో ఒకటిన్నర సెంటు నివేశస్థల ధృవీకరణ మంజూరు పత్రం అందచేత
- పీఎంఏవై పథకం క్రింద గృహం మంజూరుకు చర్యలు - శివ్ నారాయణ్ శర్మ, జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి)

**తాడిపత్రి మేజర్ న్యూస్:** యాడికి మండలంలోని పెన్నా సిమెంట్ ఫ్యాక్టరీలో (అదాని గ్రూప్ సిమెంట్ పరిశ్రమ) ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదంలో క్రిష్టిపాడు గ్రామ నివాసి అయిన బాసుపల్లి శివ కేశవ మృతిచెందగా, మృతుడి కుటుంబానికి లక్ష రూపాయల పరిహారాన్ని శివ్ నారాయణ్ శర్మ, జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) స్వయంగా ఇంటి వద్దకే వెళ్లి అందజేశారు. క్రిష్టిపాడు గ్రామ నివాసి అయిన బాసుపల్లి శివ కేశవ అను వ్యక్తి యాడికి మండలం బోయరెడ్డిపల్లి వద్దనున్న సిమెంట్ ఫ్యాక్టరీలో ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదంలో 18.12.2024 వ తేదీన మరణించడం జరిగింది. మృతుడికి భార్య గీత, 3 సంవత్సరాల కుమారుడు మహదేవ్ మరియు తల్లితండ్రులు రామాంజినేయులు మరియు లక్ష్మి ఉన్నారు. సదరు ప్రమాదం కారణంగా మరణించిన మృతుడు కుటుంబం ప్రాథమిక సంపాదనపరుడు. ప్రభుత్వం నుండి తక్షణ సహాయంగా మృతుడి కుటుంబానికి లక్ష రూపాయల పరిహారాన్ని జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) అందజేశారు. అదేవిధంగా క్రిష్టిపాడు గ్రామంలో ఒకటిన్నర సెంటుకు నివేశస్థల ధృవీకరణ మంజూరు పత్రం అందచేశారు. పీఎంఏవై పథకం క్రింద గృహం మంజూరుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) తెలియజేశారు. అదేవిధంగా పరిశ్రమవారి నుండి



రావలసిన పరిహారం అతి త్వరలో అందచేసే విధంగా చర్యలు తీసుకుంటామని మరియు ప్రభుత్వం నుండి రావలసిన పెన్షన్, ఇతర పథకాలు త్వరగా మంజూరు చేయడానికి చర్యలు తీసుకోవలసిందిగా తహసీల్దార్ ని జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) ఆదేశించారు. భవిష్యత్తులో ఎటువంటి అవసరం ఉన్న తమని సంప్రదించవచ్చని కుటుంబ సభ్యులకు జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ ఆర్డీఓ ఎబివిఎస్బి శ్రీనివాస్, పెద్దవడుగూరు తహసీల్దార్ ఉషారాణి, యాడికి తహసీల్దార్ ప్రతాప్ రెడ్డి, పాల్గొన్నారు.

## ప్రజల కోసం నిలబడే నాయకుడు వైఎస్ జగన్

- వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్ రెడ్డి



తాడిపత్రి మేజర్ న్యూస్: అధికారం ఉన్నా లేకున్నా ప్రజల కోసం నిలబడే నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అని వైయస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి కొ నుదుల రమేష్ రెడ్డి అన్నారు. వైఎస్ఆర్సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను తాడిపత్రి పట్టణంలో కొనుదులరమేష్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని రమణ మహర్షి ఆశ్రమం నందు విద్యార్థులతో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కటింగ్ జరిపారు. అనంతరం ఆశ్రమం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పేదలకు దుస్తులు, దుప్పట్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం,పరిపాలన వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాయి విజ్ఞాన్ పాఠశాలలో గణిత దినోత్సవం..

అనంతపురం విద్యా మేజర్ న్యూస్ : అనంతపురం మూడవ రోడ్డు సాయి విజ్ఞాన పాఠశాలలో డాక్టర్ శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల డైరెక్టర్లు శ్రీనివాసులు కరుణాకర్ బాబు, ప్రిన్సిపాల్ లావణ్య రామ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి, మ్యాథ్స్ ప్రాజెక్టులు ఎగ్జిబిట్ చేశారు.

క్విజ్ ప్రాజెక్ట్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.






# ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

**అనంతపురము మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని ఎస్కే యూనివర్సిటీ అనంతపురంలో ఘనంగా నిర్వహించారు. ముఖ ద్వారం వద్ద భారీ కేక్ ను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ చరిత్రలో కనీ వినీ రీతిలో సంక్షేమ పథకాలను అందించి సంక్షేమ రారాజుగా జగన్మోహన్ రెడ్డి వర్ధిల్లారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యాదవ్ సాధికారిక చైర్మన్ హరీష్ కుమార్ యాదవ్, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు లింగారెడ్డి, నరేందర్ రెడ్డి, ఎద్దుల భాను ప్రకాష్ రెడ్డి, విద్యార్థి విభాగం నాయకులు పి. హేమంత్ కుమార్, వాసు, భరత్, మహేష్, తేజేశ్వర్ రెడ్డి, రాకేష్ రెడ్డి,ఉమేష్ రెడ్డి, జయంత్ కుమార్, రమేష్,సురేష్, శివ, షేక్ష తదితర విద్యార్థులు పాల్గొన్నారు,

